2014 జూలై

# పరిశుద్ధత

ఆధ్యాత్మిక క్రైస్తవ మాసపత్రిక

ప్రధాన సంపాదకులు :

**రెవ.డా॥ కె. జోసఫ్**

సర్క్యులేషన్ :

సామ్రాట్ కొడవటికంటి

చందా వివరములు :

సంవత్సర చందా రూ. 100/-

పోషక చందా రూ. 500/-

జీవిత చందా రూ. 1000/-

విడి ప్రతి రూ. 10/-

మా చిరునామా :

ఎడిటర్

పరిశుద్ధత

పోస్‌బాక్స్ నెం. 28

ఒంగోలు - 523001

ఫోన్ : 08592-231281

## లోపలి పేజీల్లో...

సంపాదకీయం 02
ఎడిటర్

అపొస్తలుడు కొడవటికంటి 03

లియో టాల్‌స్టాయ్
ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ 06

క్రైస్తవులు భయపడతగునా
ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ 10

తన ఇల్లు కట్టును స్త్రీల విభాగము 14
శ్రీమతి రేచల్ జోసఫ్‌గారు

మావయ్య కథలు 15
రెవ.డా.కె.జోసఫ్‌గారు

సమస్తమును సమకూడి జరుగుచున్నవి 17
రెవ.డా.కె.జోసఫ్‌గారు

యౌవనుడా! నీవు ఎక్కడ నిలబడ్డావు? 19
బ్రదర్ కె. సామ్రాట్‌గారు

కడదాకా చేయిపట్టి నడిపించవా (కవిత) 21
డెస్మండ్ క్రిస్టఫర్

అక్షరయజ్ఞం - బైబిల్ క్విజ్ 22
శ్రీమతి కె.ప్రసన్న పరాక్రమ్‌గారు

India Evangelistic & Relief Fellowship

| EVANGELISM | RELIEF |
|---|---|
| Church Planting | Orphanage |
| Evangelestic, Crusades | Child Development Centers |
| Pastor's Seminars | Education (U.C.L.I. Schools) |
| Youth Ministry | Widows & Leprosy Care |
| T.V.Ministry | Medical Assistance |
| Magazine Ministry | Help in Natural Calamity |
| Audio Ministry | Flood Relief |
| Jail & Prison Ministry | Mobile Medical Ministry |
| IERF International | Children Care Ministry |
| Hanna Women Ministries | |

**ప్రకటన రేట్లు**

| | | |
|---|---|---|
| టైటిల్ 4వ పేజీ | ..... | రూ. 3,000/- |
| టైటిల్ 3వ పేజీ | ..... | రూ. 2,000/- |
| లోపలి పేజీ | ..... | రూ. 1,000/- |

# సంపాదకీయం.....



ప్రభువునందు ప్రియ పరిశుద్ధ పాఠకులకు ప్రభువు నామములో శుభాభివందనములు. పరిశుద్ధత మాసపత్రికను మీరు ఎంతో ఆదరిస్తునందుకు దేవునికి కృతజ్ఞతలు చెల్లించుచున్నాము. ఈ పత్రిక అందని వారు ఇక్కడ ఇవ్వబడిన నెంబరుకు ఫోన్ చేసినట్లయితే మీకు వెంటనే పంపగలము. అక్షరయజ్ఞనములో పాల్గొనే వారి సంఖ్య చాలా తగ్గిపోయినది. కారణం తెలియదు. మే, జూన్ మాసముల అక్షర యజ్ఞనములను జూన్‌లో ప్రచురిస్తాము. చాలా కొద్దిమంది మాత్రమే రాశారు. అనపర్తి మేరి, కొలచనకోట, బి.ఏ. మొదటిసంవత్సరం, ఎ. ఐశ్వర్య బియస్సి, మూడవ సంవత్సరం, ఆలకూరపాడు గెలుచుకున్నారు. వారికి బహుమతులు పంపబడినవి. మీరు రాసే పజిల్స్ ప్రతి నెల 7వ తేదీ లోపల పరిశుద్ధత ఆఫీసుకు పంపవలెను. ఫోన్‌లో చెప్పేవారు జవాబులు కాగితం మీద కూడా వ్రాసి పంపవలెను. మీరు రాసే కథలు, గేయాలు, కార్టూన్స్ ప్రచురించగలము. ప్రచురించబడిన ప్రతి అంశమునకు బహుమతులు ఇవ్వబడును. GNM., B.Sc. Nursingలలో ఖాళీలు కలవు.

ప్రస్తుత ప్రపంచ పరిస్థితులనుబట్టి అక్రమము విపరీతముగా పెరిగిపోతుంది. అపాయకరమైన సంగతులు సంభవిస్తున్నవి. క్రైస్తవులకు మన దేశంలో కూడా విపరీతమైన హింసలు మొదలైనవి. కనుక రాబోవు అపాయకరమైన దినములలో మనము, మన కుటుంబాలలో, ప్రతి కుటుంబములో ప్రార్థనలు, ఉపవాస ప్రార్థనలు జరుపవలసినదిగా మనవి. ప్రపంచం అంతటా యుద్ధ వాతావరణం అలుముకొని ఉన్నది. అంతరిక్షములో విపరీతమైన పరిణామాలు జరుగుచున్నవి. ఎప్పుడు ఏ ఒప్పందము జరుగునో ఎరుగకుండా ఉన్నాము కనుక దయచేసి ప్రార్థించండి.

–ఎడిటర్

సీరియల్

# అపొస్తలుడు

5

– కొడవటికంటి

తన ఇంటి ముందు అంటే – ముఖద్వారం ప్రక్కన 'మెజూజా' యెహోవా దేవుని యొక్క నామము తగిలించ బడివుంటుంది. ప్రతి యూదుని ఇంటికి గుర్తు ఇదే – "మహోన్నతుడైన దేవుని నామము, ఈ ఇంటికి రక్ష". ఇంటికి వచ్చేటప్పుడు, బయటకు వెళ్ళేటప్పుడు వ్రేళ్ళతో ఆ నామాన్ని తాకి, వ్రేళ్ళు నోటికి అద్దుకొని ముద్దు పెట్టుకుంటారు.

చిన్నతనం నుండి యూదుడు యూదుడే! ఏ దేశములో ఉన్నా, ప్రపంచంలో ప్రత్యేకించబడిన వారు. చుట్టూ నివసించే జనాంగాలు ఎగతాళిచేసినా, గౌరవించినా మారలేదు.

సౌలు తన జాతిని తలచుకొంటూనే, జీవముగల దేవునిచే ప్రతిష్ఠించబడటం కంటే ఆశీర్వాదం ఈ లోకంలో మానవులకు ఏముంది? అనుకొన్నాడు.

తార్సు పట్టణం – మహాపట్టణం. ఆ పట్టణంలో అన్ని జాతుల వారు ఉన్నారు. అన్ని జాతుల వారు కూడా యూదుని వైపు చూస్తారు. కానీ, యూదులు పొరపాటున కూడా ఇతరుల విషయం ఆలోచించిరు. వారి ఆచార వ్యవహారాలను తెలుసుకోవడానికి ప్రయత్నించరు. ప్రతి యూదుడు తన కుటుంబంలో మగ సంతానానికు 'తోరా' బోధించవలిసియున్నది. బోధింపబడిన దానిని ఆచరింపచేసే కార్యక్రమం ఇంటి యజమానురాలిది.

ప్రతి యూదుడు చిన్నతనం నుండి ఆరు ముఖ్యమైన పండుగులు ఆచరించాల్సిందే. చలికాలం వచ్చే 'దీపముల పండుగ', 'దేవాలయ ప్రతిష్టత' – మెకబీయుల యూవా రాజు గెరాజీము కొండ మీద ఉన్న సమరయుల పోటీ దేవాలయమును పడగొట్టించి, యెరూషలేము దేవాలయ మును ప్రతిష్ఠించినందుకు. రాణియైన 'ఎస్తేరు' వలన వచ్చిన రక్షణను గుర్తు చేసుకొనే 'పూరీము పండుగ', మరణదూత ఇశ్రాయేలీయుల ఇంటి ద్వారములకు గొఱ్ఱెపిల్ల రక్తము చూచి, దాటి పోయిన తర్వాత ఈజిప్టు దాస్యము నుండి విముక్తి వలన 'పస్కా పండుగ', ఏడో నెల ఏడో దినమున వచ్చే 'ప్రతిష్టత పండుగ', 'పర్ణశాలల పండుగ'.

ఈ పండుగలన్నీ చిన్ననాటి నుండి బిడ్డల హృదయాలను కట్టివేస్తాయి. దావీదు కీర్తనలు, ప్రవక్తల వచనాలు, చిన్న ప్రార్ధనలు తండ్రి నేర్పిస్తారు.

ఉదయం పదకొండు గంటలకు బయలుదేరిన బగ్గీ ఒంటిగంట అయ్యేసరికి 'షామీరు' పట్టణం చేరింది. ఇక్కడ అరగంట ఆగుతుంది. అందరూ భోజనానికి బయలుదేరారు. యూదులు అన్యులతో కలసి భోజనం చెయ్యరు కనుక తను సిసారియాలో తీసుకొని వచ్చిన రొట్టెలు, పండ్లు అక్కడ తిన్నాడు. అలా ఒంటరిగా తింటుంటే చాలా బాధగా ఉండేది. తను కూడా అందరితో కలసిమెలసి తిరగాలని, వారి ఆటపాటల్లో పాలు పంచుకోవాలని ఎన్నోసార్లు ఆశపడ్డాడు. చాలామంది తనతోటి యూదా యువకులు చాటుచాటుగా జీవించే జీవితం తనకు తెలియనిది కాదు. తనను తన తోటివారిలో మచ్చలేని వానిగా అందరూ గుర్తించారు. బాల్యము నుండి తన జీవితం ఎటువంటిదో అక్కడ తార్సులోగాని, ఇక్కడ యెరూషలేములోగాని అందరికీ తెలుసు. అందరికంటే ముందుగా తన జీవితం తనకు తెలుసు. దేవుని యెదుటను మనుష్యుల యెదుటను యధార్ధంగానే జీవించాడు. కాని తన లోపల ఈ భయంకర యుద్ధము తనకు తెలుసు. దేనినైతే చంపి వెయ్యాలని ప్రయత్నించాడో, ఇప్పుడు ప్రయత్నిస్తున్నాడో ఆ నైజం ఇంక చచ్చిపోదా? అనుకున్నాడు.

ధర్మశాస్త్రానుసారంగా జీవించాలంటే, దానికి తగిలించిన 'షామా'ను ఖచ్చితంగా పాటించాలి. కొంచెం చనువిస్తే ఆ చనువు పూర్తిగా పాకుతుంది. అన్యులతో కలసి భోజనం చేస్తే ఏమిటి? మరి లేవీయకాండంలో భోజన విషయములో ఖచ్చితమైన నిబంధనలతో అన్యుల దేశములో యూదులు నాటిన చెట్ల పండ్లు మూడు సంవత్సరాల వరకు పవిత్రముగా ఎంచాలి. నాలుగో సంవత్సరమున వాటి ఫలములన్నియు యెహోవాకు ప్రతిష్ఠములైన స్తుతియాగ ద్రవ్యములవుతాయి. అయిదో సంవత్సరమున వాటి ఫలములను మీరు తనవచ్చును' అని వ్రాయబడియున్నది గదా!

అయినప్పటికీ దేవునికి పక్షపాతం వుందా? లేదు అని ఖచ్చితంగా చెప్పగలడు. కాని యూదా ప్రజలను ఏదో ప్రత్యేకమైన పని మీద వేరు చేశాడు. ఆ పని పూర్తి అయిన తర్వాత దేవుని యొక్క ఆ సంకల్పం నెరవేరిన తర్వాత అన్యజనులకు, యూదులకు భేదము ఉండదు. అయినా దేవుని కార్యాలను గూర్చి ఆలోచించటానికి తిరస్కరించటానికి మానవుని మెదడుకు శక్తి చాలదు. కనుక రెండు ఆలోచనలు ఎన్నటికీ దేవుని నీతిని నెరవేర్చవు.

అందువల్లనే ఏలియాగారు బయలు దేవత యొక్క పూజారులను వధించే ముందు ఎన్నాళ్ళమట్టుకు మీరు రెండు తలంపుల మధ్య తడబడుతారు? ప్రజలలో ఒకే తలంపు ఒకే దేవుడు ఇదే నియమం. అందుకే చిత్రవధ.

ఏలియావంటి ఆత్మ కలిగిన వాడెవడు? సౌలు యొక్క ఆలోచనలకు అంతరాయం ఈ గుఱ్ఱపు బగ్గీ. మళ్ళీ ప్రయాణం, ప్రయాణీకులు ఒకరి తర్వాత ఒకరు కూర్చున్నారు. ఈ బగ్గీ ఖరీదైనది, ఖరీదైన మనుష్యులు. అందరిలో ఖరీదైన వాణ్ని నేనే. నిజమే! అందువల్లనే వీరు ఎగతాళి చేయటం లేదు. కాని వారితో కలసి భోజనం చెయ్యనందుకు యూదులను ఎగతాళి చేసేవారే! ఈ బగ్గీ అన్ని గ్రామాలలో నిలువదు. మళ్ళీ గిబియా దగ్గర ఆగుతుంది. తరువాత యెరూషలేము. గిబియా సిసారియా అంత పెద్ద పట్టణమే. కాని అంత నాగరికమైనది కాదు.

ఇశ్రాయేలీయుల మొదటి రాజు తన గోత్రికుడే. బెన్యామీనీయుడు, ధనవంతుడు. పరిపాలించిన రాజధాని ఈ గిబియా. పూర్వం గొప్ప కట్టడాలు ఉండేవి. కాని దావీదు మహారాజు యెబూసును పట్టుకొని యెరూషలేముగా పేరు మార్చి దానిని రాజధానిగా చేసిన తర్వాత గిబియా ప్రాధాన్యత పూర్తిగా తగ్గిపోయింది. ఇప్పటికి వెయ్యి సంవత్సరాల కిందటి మాట. ఇప్పటికైనా గిబియా పెద్ద పట్టణమే. కొంచెంసేపు బండి నిలిపినప్పుడు ద్రాక్షారసం త్రాగుతున్నారు. బండిలో వున్న వారందరిలో సౌలు మితముగా పుచ్చుకున్నాడు.

ఇప్పుడు రాబోయేది యెరూషలేము. కాలిబాటన పోతే ఆరు కిలోమీటర్లు. కానీ అన్నీ కొండలే! యెరూషలేము చుట్టూ పర్వతాలు ఉన్నట్లు యెహోవా ఇది మొదలుకొని ప్రజల చుట్టూ ఉండాలి. ఈ పాట దావీదు రాజు వ్రాశాడని కొందరంటారు. కాదు. ఇది యాత్ర కీర్తన 1. బబులోను చెర నుండి విడిపించబడిన యూదులలో ఎవరో వ్రాశారని కొంతమంది అంటారు. సాయంకాలం ఆరుగంటలైనా ఎండ విపరీతంగా ఉంది. ఎడారి ఓడలు ఒంటెలు, బారులుగా యెరూషలేముకు బరువుతో ఇంటివైపు తిరుగు ముఖం పట్టారు. అయిదు సంవత్సరాల క్రితం ఈ పట్టణాన్ని వదలి వెళ్ళవలసి వచ్చింది. గమలియేలుగారి వద్ద విద్యాభ్యాసం ముగించిన ప్రతి విద్యార్థి ముప్పై సంవత్సరాలు దాటిన తర్వాత కొన్ని సంవత్సరాలు సొంత గ్రామాలలో దేవుని ప్రతినిధిగా పనిచేసి, అనుభవం గడించి తిరిగి యెరూషలేము వచ్చినప్పుడు అతనిని రబ్బీగా అభిషేకిస్తారు.

విద్య పూర్తి చేసిన వారు, ధనవంతులు, వివాహితులు ఐతే మహాసభలో ఖాళీ వుంటే సన్హెద్రిన్ సభలో సభ్యులుగా ఉన్నవారిలో మూడింట రెండువంతుల సమ్మతితో క్రొత్తగా సభ్యత్వం పొందవచ్చును. డెబ్బైమంది ఉండే ఈ సభలో సభ్యులకు అధ్యక్షుడు ఆనాటి ప్రధానయాజకుడే.

విద్యాభ్యాసం పూర్తిచేసి, గ్రామసేవకై తార్సువచ్చి దాదాపు లుస్త్ర, దర్బె, గలతీయ దేశాలలోని కొన్ని గ్రామాలలో ధర్మశాస్త్ర బోధ పూర్తి చేసిన తర్వాత వివాహం జరిగింది. వధువు పూర్తిగా యూదా మత ప్రవిష్టురాలు, చక్కనిది. విద్య ఎక్కువగా లేకపోయినందువలన మత ఛాంధసురాలని చెప్పవచ్చు. యూదులు తప్ప మిగిలిన మానవ జాతులన్నీ నిమ్న జాతులని ఆమె అభిప్రాయము. యెరూషలేములోని యూదులు సమరయులను, అన్యజాతికి చెందిన కుక్కలు అని తెగ తిడతారు. ఆ బాపతు మనిషి తన భార్య. సన్హెద్రిన్ సభ నుండి ఇద్దరు సభ్యులను బహిష్కరించారు కనుక ఆ ఖాళీలలో ఒక దానికి తన పేరు సిఫారసు చేయబడినట్లు వచ్చిన ఉత్తరమునుబట్టి వెంటనే ఆలస్యం చేయకుండా తను యెరూషలేము బయలుదేరి వస్తున్నాడు.

సాధారణంగా సన్హెద్రిన్ సభ్యత్వం అందరికీ లభించదు. మొదటి నుండి తను సన్హెద్రిన్ సభ్యత్వానికి దగ్గరలో ఉన్నట్లు వార్తలు వచ్చినా ఇంకా పది సంవత్సరాలకైనా, ఎవరయినా వయోవృద్ధులు చనిపోతేనో లేక యూదా మతానికి ఏకఛత్రాధిపతిగా ఎలుతున్న సద్దూకయ్యుడైన అన్నని సంతోష పెట్టగలిగితేనే సభ్యత్వం. అతనిని డబ్బుతో తప్ప ఎవరూ, ఏ

రకంగానూ సంతోష పెట్టలేరు. లంచం ఇవ్వటం, తీసుకోవటం దేవుని దృష్టిలో హేయము కనుక తను ఆ పని చెయ్యలేదు. అనుకోకుండా జరిగిన ఈ పిలుపు తనకు సంతోషమూ, దుఃఖమూ కలిగించాయి. క్రొత్తగా పెళ్ళి చేసుకున్న తను, తన భార్యను కొంచెమైనా అర్థం చేసుకోలేదు. అనుభవించలేదు. దైవేచ్ఛ! ఇంతకీ సభ నుండి బహిష్కృతులైన ఆ సభ్యులు ఎవరో? ఎందుకు బహిష్కరించబడ్డారో తెలియదు.

సన్హెద్రిన్ సభ అంటే దయామయిల కూడిక. అందువల్ల వివాహితులకు మాత్రమే ప్రేమ, దయ, కరుణ వుంటాయి అనే నమ్మకంతో వివాహం ఒక సభ్యత్వ షరతు అయింది. ఈ సభ సభ్యుల దయ, జాలి ఎంత గొప్పవి అంటే నేరస్తులను శిక్షించటానికి నలభై కొరడా దెబ్బలు విధించారు. అయితే ఈ సభ యొక్క జాలి గుండెకు గుర్తుగా ఒక్క దెబ్బ కొట్టకుండా ఆపి, ఒకటి తక్కువ నలభై దెబ్బలు శిక్ష. అటువంటిది ఈ సన్హెద్రిన్ సభ. దానిలో సభ్యులకు ప్రపంచమందంతటా యూదులు ఎక్కువగా భయపడతారు.

తను గమలియేలుగారి దగ్గర శిష్యరికానికి క్రొత్తగా వచ్చిన రోజుల్లో తెల్లని నిలువుటంగాలు ధరించిన వారు కనబడినప్పుడు చాలా సంతోషం, అభిమానం కలిగేవి. పరిసయ్యులందరు అలానే వుండేవారు. తను పెద్దవాడనైన తర్వాత అలానే ఉంటాను అనుకునేవాడు. కానీ తను వయసులో పెరిగే కొలది వారి వేషధారణ, భాష ఎబ్బెట్టుగాను, అనుకరణ యోగ్యమైనది కానట్లుగాను తోచింది. ఎందుకు అలా తోచిందో తనకు తెలియదు. కాని తన హృదయానికి నచ్చలేదు. యధార్ధ హృదయం జీవితం ఇవి రెండూ దేవుని వలననే కలుగుతాయి అని తెలుసుకున్నాడు.

ఉత్తరదిశ ద్వారం గుండా యెరూషలేము పట్టణంలో ప్రవేశించినపుడు కలిగిన ఆనందం, ఎంతోకాలంగా దూరమైన ప్రియ స్నేహితుణ్ణి కలుసుకున్నట్లుగా ఉంది.

"యెరూషలేమా! నేను నిన్ను మరచిన యెడల
నా కుడిచేయి, తన నేర్పు మరచును గాక!
నేను నిన్ను జ్ఞాపకము చేసినని యెడల
నా ముఖ సంతోశము కంటే
నేను యెరూషలేమును హెచ్చుగా ఎంచని యెడల
నా నాలుక నా అంగిట అంటుకొనును గాక!"

అన్న కీర్తన చప్పున స్ఫురించింది.

గాడిద గుంపు ఒకటి అడ్డం వచ్చినందున గుఱ్ఱపు బగ్గీ నిలిచింది. సాయంకాలం నీళ్ళకోసం యువతులు భుజాలపై కడవలతో నిలబడిపోయారు. ఏవో కొన్ని బాటలు తప్ప మిగిలిన వీధులన్నీ ఇరుకుగానే ఉంటాయి. చిన్న రథం వేగంగా వెళ్ళినా తెల్లని దువ్వ తలంతా నిండిపోతుంది. ఈ దిక్కునుండి యెరూషలేము ప్రవేశము అంత ఆకర్షణీయమేమీ కాదు. మనం యెరికో నుండి దక్షిణదిశలో ప్రవేశిస్తే ఒక్కసారిగా కెద్రోను వాగును మ్రింగేటట్లు కనిపించే పెద్ద గోడదాటంగానే పట్టణమంతా కనిపిస్తుంది. అదేవిధంగా ఉత్తరంవైపుగా బేత్లెహేము నుండి ప్రయాణం చేసివస్తే ప్రహరీ దాటిన తర్వాత పట్టణం కనిపిస్తుంది. పడమర వైపుగా వస్తే పెద్ద కొండలు ఎర్రని రంగులో కనిపిస్తాయి. కాని ఈ దారిలో ప్రవేశించే క్రొత్త వారికి ఏ విధమైన క్రొత్తదనం గోచరించదు.

దేవాలయానికి ఉత్తరాల ఉన్న గమలియేలు నివాసం ఎంతో పెద్దది. బ్రహ్మచారులైన శిష్యసముదాయం కోసం కట్టిన గృహాలు ఎంతమందికైనా వసతి కల్పిస్తాయి. ఇప్పటికే పొద్దు చాలా గడచినందున ఆ రాత్రిపూట తన అక్క ఇంటికి వెళ్ళటం వారికి ఇబ్బంది కలిగించటం ఎందుకు? ఉదయాన్నే వెళ్ళవచ్చులే అని గమలియేలుగారి వసతి గృహంలో ఆ రాత్రి గడపాలని నిశ్చయించుకున్నాడు.

ఆవరణము వద్ద తన సామాను మొత్తం దించి, లోపల కాపలా మనిషిని పిలిస్తే వచ్చాడు. తనకు ఆ మనుష్యుడు పరిసరాలు పాతవి అయినందున స్నానం చేసి భోజనం చేద్దామని బయలుదేరితే ఎంతో తృప్తిగా అనిపించింది. పదమూడు దినముల నుండి ఈ విధముగా తృప్తిగా స్నానం చెయ్యటానికి, భోజనం చెయ్యటానికి కుదరలేదు. తన అక్క ఇంటికి వెళ్ళేకంటే ఇక్కడే ఆత్మీయత అనిపిస్తుంది. భోజనం అయిన తర్వాత తనకు కేటాయించిన గదిలో పడుకుంటే అయిదు సంవత్సరాల క్రితం ఇక్కడ నుండి బయలుదేరిన ఆఖరు రాత్రి గుర్తుకు వచ్చింది.

**(సశేషం)**

సీరియల్

# నాట్యం తరువాత ఇవాన్ 5
## (లియో టాల్‌స్టాయ్)

**గత సంచిక తరువాయి....**

అయితే మీరనేది ఒక మనిషి తనంతట తాను మంచిచెడ్డలను గురించి అర్ధం చేసుకోలేడని, పరిస్థితులు అతని మారుస్తాయని అంటారు. అయితే నేనంటాను, ఇదంతా ఒక దైవఘటన అని. నా జీవితం చూస్తే ...

పై మాటలను మా స్నేహితుడు ఇవాన్ వెసిలివిక్ – మానవ జీవితం పరిసరాల ప్రాముఖ్యత లేకుండా ఒక వ్యక్తి తన వ్యక్తిత్వాన్ని మార్చుకోజాలడు అనే వాదన అనంతరం చెప్పాడు. ఒక వ్యక్తి తనంతటతాను మంచి చెడును అర్ధంచేసుకోలేడని మా ఇవాన్ వెసిలివిక్ తన మనసులో రేగుతున్న ఆలోచనలన్నిటిని తన జీవితములో జరిగిన సందర్భాలకు అన్వయించుకొని చెప్తాడు. ఇది అతని అలవాటు. తను ఒక సంధర్భాన్ని ఎందుకు వివరిస్తున్నాడో ఆ విషయం మరిచిపోతుంటాడు. కాని చెప్పినంతవరకు ఎంతో యదార్ధతతోను ఆలోచనలు రేకెత్తించే విధంగా చెబుతుంటాడు. అదేవిధంగా ఇప్పుడు కూడా జరిగింది.

“నా జీవితం అంతా చుట్టు ఉన్న వాతావరణం ప్రకారం కాక మరో విధంగా మలచబడింది” అన్నాడు.

“అదేంటి?” అన్నాము.

‘‘ఆ సంగతంతా మీకు అర్ధమయ్యేటట్లు చెప్పాలంటే చాలా విషయాలు మీకు వివరించాలి” అన్నాడు.

“అయితే చెప్పండి వింటాము” అన్నాము. ఇవాన్ కొంచెం ఆలోచించి తల ఆడించాడు.

‘‘నా జీవిత గమనమంతా ఒక్కరాత్రిలో మారిపోయింది లేక ఒక ఉదయంలో....” అన్నాడు.

“ఎందుకు, ఏమి జరిగింది?” అన్నాడు మాలో ఒకరు.

“ఏమి జరిగిందంటే – నేను ప్రేమలోపడ్డాను. అంతకుముందు పడలేదని కాదు. ఇది మాత్రం చాలా ప్రత్యేకమైనది. చాలాకాలం క్రితం జరిగింది. ఇప్పుడామెకు పెండ్లయిన కుమార్తెలు కూడా ఉన్నారు. ఆమె లెరింకా”. అని ఆమె ఇంటి పేరు మాత్రం చెప్పాడు.

“ఈ యాభయవ ఏడాదిలో కూడా ఆమె చాలా అందంగా ఉంది. ఆమె తన పద్దెనిమిది ఏండ్ల వయసులో సన్నగా నాజూకుగా, గౌరవప్రదంగా నడిచేది – అంటే గర్వంగా కాదు, హుందాగా ఉండేది. సన్నగా ఉండినను పొడవుగా, చక్కని నవ్వు. ఆ నవ్వు మరెవరికి లేదు, రాదు. ఆమె నవ్వినప్పుడల్లా ఆమెకండ్లు మెరిసేవి”.

“ఎంతచక్కగా వర్ణిస్తున్నారే!” అన్నాడు మా రవి.

“వర్ణనా! ఔను, ఆమె అందాన్ని మీకు నేను సరిగా అందించలేను. చాలాకాలం క్రితం ఏమి జరిగిందో మీకు చెప్పటానికి ప్రయత్నిస్తున్నాను. అప్పుడు నేను యూనివర్సిటిలో చదువుతున్నాను. మాకు రాజకీయ సంఘాలు, క్లబ్‌లు లేవు. మేము విద్యార్ధులతో చదువుకోవడం, సంతోషంగా ఉండడం. నేను బాగా డబ్బు, దర్పం ఉన్న అందమైన యువకుడిని. షికారుకు చక్కని గుఱ్ఱం ఉంది. అప్పుడప్పుడు గర్ల్‌ఫ్రెండ్స్‌తో షికారు వెళ్ళేవాడిని. నేను బీరు తప్ప ఏమీ తాగేవాడిని కాదు. అంతేకాని బ్రాందీ, విస్కీ త్రాగేవాడిని కాదు. సాయంకాలం ఎక్కువగా డ్యాన్స్ చేసేవాడిని.

“ఆ వయస్సులో ఉన్న మీ ఫోటో చూశాను. చాలా చక్కగా ఉన్నారు” అని ఆయనకు దగ్గర కూర్చున్న స్త్రీ చెప్పింది.

“డ్యాన్సు చెయ్యటానికి నేనెప్పుడు లెరింకాని వెంబడించేవాడిని. ఆ ప్రత్యేకమైన రాత్రి అంతా ఆమెతో డ్యాన్సు చెయ్యాలని నిశ్చయించు కున్నాను. కాని శరీర

సంబంధాలను గురించి ఎన్నడు ఆలోచించలేదు."

"ఆమె నడుం చుట్టు చేయివేసి డ్యాన్సు చేస్తూ శరీర విషయం ఆలోచించకుండా ఎలా ఉన్నారు?" అని మాలో ఒకరు అడిగారు.

ఇవాన్ వెసిలివిక్ పెద్దగా, కోపంగా అరిచారు. "నవ సమాజము అంతా ఇంతే! ఇప్పటివారు శరీరం గురించి తప్పితే మరి ఏదీ ఆలోచించరు. మా రోజుల్లో అలాకాదు. ఆమెను ఎక్కువగా ప్రేమించే కొలది ఆమె శరీరము విషయం తర్వాత స్థాయిలో ఆలోచిస్తాము. ఈ రోజుల్లో మీరు పాదాలు, కాళ్ళు, ఇవి చూస్తారు. అవన్నీ నాకు తెలియవు. మీరు ప్రేమించే అమ్మాయిని దిగంబరిగా చూడాలని ఆశిస్తారు. నా దృష్టిలో 'ఆల్ఫోనస్కర్' చెప్పినట్టు ఆయన మంచి రచయిత. నేను ప్రేమించిన స్త్రీ తన శరీరానికి మొత్తానికి ఇత్తడి తొడుగు ధరించినట్లు భావిస్తాను అన్నాడు. మేము అలా చెయ్యము. మేము ప్రేమించిన వ్యక్తిని దుస్తులతో కప్పాలని నోవహు మంచి కుమారుడు చేసినట్లు.... ఓహ్! అదంతా మీకు అర్ధంకాదు.

ఆమెతో ఆ రాత్రి ఎక్కువ సమయము డ్యాన్సు చేశాను. సమయమంతా ఆమెతో ఆ రాత్రి ఎలా గడిచిపోయిందో తెలియదు. రెండు గంటలైన తర్వాత ఆమె కూర్చున్నప్పుడు 'భోజయపు ఖర్చు నాది' అన్నాను.

'సరె కాని నన్ను మా వాళ్ళు ఇంటికి తీసుకొని పోకుండాలి కదా!' అన్నది.

'నిన్ను విడిచిపెట్టకూడదు అనుకుంటున్నాను' అన్నాను.

'సరే! మీ చేతిలోని విసనకర్ర ఇలా ఇవ్వండి' అన్నది.

'క్షమించండి! మీ విసనకర్ర నాతోనే ఉండిపోయినది అని, విసనకర్ర ఆమెకు ఇచ్చాను.

'ఇదిగో!' అంటూ ఆ విసనకర్రలోని ఒక 'ఈక'ను లాగి 'ఇది మిమ్ములను సంతోషపెడుతుంది' అని నా చేతికిచ్చింది.

ఆ ఈకను నా చేతిలోని గ్లౌస్‌లో పెట్టుకొని నేను కృతజ్ఞతలు తెలిపాను. నేను గాలిలో తేలిపోతున్నాను. నా అంత అదృష్టవంతుడు ఈ లోకములో లేడు అని అనుకున్నాను.

'చూడు! వాళ్ళు నా తండ్రిని డ్యాన్సు చెయ్యమని అడుగుతున్నారు' అన్నది.

వాకిలి దగ్గర నిలుచున్న ఓ పొడవాటి అందమైన మిలటరీ ఆఫీసర్ కొంతమంది స్త్రీలతో మాట్లాడుతున్నాడు.

'లెరింకా! ఇలా రా!' అని ఓ ధనవంతురాలు పిలిచింది. లెరింకా వాకిలివద్దకు వెళ్ళింది. నేను ఆమెను వెంబడించాను.

'మీ తండ్రిని నీతో డ్యాన్సు చెయ్యమను' అని ఆమె తండ్రి వైపు తిరిగి 'పీటర్! మీరు డ్యాన్స్ చెయ్యండి' అన్నది. అతను చాలా అందగాడు. మంచి రంగు, పెద్దమీసాలు. నవ్వినప్పుడు కండ్లు మెరుస్తున్నాయి. మేము అతని దగ్గరకు వచ్చినప్పుడు ఆయన – 'లేదు నాకు డ్యాన్సు అలవాటు తప్పింది. చెయ్యలేను' అన్నాడు. ఆయన మిలటరీ ఆఫీసరు.

తరువాత తన వరలో నుండి కత్తి బయటకు తీసి అక్కడ నిలిచియున్న ఓ యవ్వనస్తునికి ఇచ్చాడు. అంతా చట్ట ప్రకారం జరుగవలసినదే కదా అని కుడిచేత్తో కుమార్తె చేయి పట్టుకొని మ్యూజిక్ కొరకు ఆగాడు. డ్యాన్సు మొదలవగానే ఆ హాలులో ఉన్నవారందరు ఆ తండ్రి కూతుళ్ళ డ్యాన్సులో మునిగిపోయారు. నేను తన్మయత్వముతో చూస్తున్నాను. అతను ధరించిన బూట్సు చాలా పాతకాలపువి. మంచివన్నీ తన కుమార్తెకు వదిలి తను సాధారణమైనవానిగా ఉన్నాడు అనిపించింది. అవి చాలా చవకబారువి.

డ్యాన్సు అయిన తర్వాత తన కుమార్తె ముఖాన్ని రెండు చేతులతో దగ్గరకు తీసుకొని ముద్దుపెట్టుకున్నాడు. ఆ యవ్వనస్తుని చేతులోని కత్తిని మరలా తీసుకొని తన వరలో ఉంచాడు.

తర్వాత లెరింకా, నేను కలిసి భోజనపు బల్ల దగ్గరకు వెళ్ళాము. బీరు ప్రారంభించినపుడు ఆమె తన గ్లాసు మీదుగా నన్ను చూస్తుంది అని గ్రహించాను. ఆమె నన్ను ప్రేమిస్తోంది. నేను ఆమెను ప్రేమిస్తున్నానని ఆమెకు తెలుసు. ఆమె కూడా నన్ను అంతగా ప్రేమిస్తోంది. చాలా లోతైన ప్రేమ. కాని నేను ఆ సంగతి బయటికి చెప్పలేదు. ఇప్పటికి ఎంతోకాలంగా ప్రేమించుకుంటున్నాము. అయితే బయటికి ఎవరూ చెప్పుకోలేదు. నేను ఆమెను అడగలేదు.

నేను ఇంటికి వెళ్ళిన తర్వాత దుస్తులు మార్చుకుంటూ – ఆమె నాకిచ్చిన ఫ్యాన్‌లోని ఈక, తను వాళ్ళ అమ్మతో బండి లోనికి వెళ్ళేటప్పుడు నా చేతికిచ్చిన ఆమె గ్లౌసు, నా కండ్లు మూసుకోకపోయినా ఆమెను చూడగలుగుతున్నాను. ఆమెతో కలిసి భోజనము చెయ్యటం, ఆమె తండ్రితో ఆమె డ్యాన్సు, నా మనసులో నిండిపోయాయి.

అప్పుడు నేను చనిపోయిన నా తమ్మునితో కలిసి జీవిస్తున్నాను. వానికి ఈ డ్యాన్సులు, క్లబ్‌లు అసలు పడవు. రేపు, ఎల్లుండి వ్రాయబోయే యూనివర్సిటి పరీక్షకి సిద్ధపడుతున్నాడు. వాని తల దిండులో దూర్చి నిద్రపోతున్నాడు. వాని తలమీద ప్రేమతో నిమిరాను. నా హృదయంలోని ఈ ఆనందం నిద్రపోతున్నవానికి తెలియదు కదా! అనుకున్నాను.

శబ్ధం చెయ్యకుండా మెట్లు ఎక్కి, పైన నా గదిలోకి వెళ్ళి పడుకున్నాను. ఇంట్లో పనివాడు భోజనము తెచ్చాడు. కాని అది తినలేని సంతోషంతో నా హృదయం నిండిపోయింది. ఎటుచూసినా లెరింకా కనబడుతున్నది. ఇటువంటి సంతోషం నా జీవితములో ముందెన్నడు ఎరుగను. నిద్రపోవాలంటే నిద్ర రావడంలేదు. గాలిలో తేలియాడినట్లుగా ఉన్నది. అదీకాక గది చాలా వేడిగా ఉంది. నా యూనిఫారం వేసుకోకుండా తొందరగా హాలులోకి వెళ్ళి నా పైకోటు వేసుకొని ముందు వాకిలి తలుపు తీసుకొని వీధిలోకి వచ్చాను.

రాత్రి నాలుగుగంటలు. అంటే తెల్లవారు నాలుగు గంటలకు నేను డ్యాన్సు హాలు వదిలాను. అది మామూలు రాత్రే! మంచు బాగా కురుస్తుంది. కురిసిన మంచు కరుగుతూ ఉంది. లెరింకా వాళ్ళ ఇల్లు – వీధి చివరిలో ఉంది. పెరేడ్ గ్రౌండ్సుకు ఆనుకొని అవతలప్రక్కన ఆడపిల్లల హాస్టల్ ఉంది. ఖాళీగా ఉన్న చిన్న వీధి నుండి రాజమార్గంలోకి వచ్చాను. చాలామంది మనుష్యులు నడుస్తున్నారు. మంచువల్ల ఏదీ సరిగా కనపడడం లేదు. గుఱ్ఱాల మీద తిరిగేవారే ఎక్కువమంది.

నేను ఆ ఇంటి ప్రక్కన ఓ పెద్ద నల్లని గుంపుచూశాను. పైపుల, డ్రమ్ముల శబ్ధం వినబడింది. అవి చాలా భారంగా వ్రోగుతున్నాయి. అంత ఆహ్లాదకరంగా లేదు. ఇందాక డ్యాన్సు హాలులో మధురమైన మ్యూజిక్ విన్నాను. అదేమై యుంటుంది? అనుకున్నాను. నేను జారుతున్న పొలం మధ్యకి వచ్చాను. వంద అడుగులు నడిచాను. ఆ మంచులో చాలా నల్లని ఆకారాలు కనపించాయి. వారంతా సిపాయిలు.

ఎవరో ఓ మాసిపోయిన కోటు వేసుకున్న వ్యక్తి నాతో నడుస్తున్నాడు. కలిశాడు. అతను నన్నుదాటి కొంతదూరం ముందుకు వెళ్ళి ఆగాడు. ఆ సిపాయిలు రెండు వరుసలలో ఎదురెదురుగా నిలచున్నారు. వారి తుపాకులు వారినంటి ఉన్నవి. డ్రమ్ములు బాధాకరమైన శబ్ధం చేస్తున్నవి.

నా ప్రక్కన నిలుచున్న వ్యక్తిని చూసి 'అదేమిటి?' అన్నాను.

'ఒక విదేశస్తుని ఇరగ కొడుతున్నారు' అని కోపంగా అని ఆ చివరికి చూస్తున్నాడు. అటు చూచాను. ఒక వ్యక్తిని రెండు వైపులా కొడుతున్నారు. అతను త్వరగా నడుస్తూ నా వైపు వస్తున్నాడు. వారిద్దరి మధ్యన ఒక ఆఫీసరు ఓవరు కోటు వేసుకొని ఉన్నారు. వెనుక కొట్టినప్పుడు ముందుకు బోర్లపడ్డాడు. లేపి నిలుచోబెట్టి ముందువైపు కొడితే వేనుకకుపడ్డాడు. ప్రక్కన నిటారుగా

నిలుచుని నడుస్తున్నవాడు లెరింకా తండ్రి – మీసాలు ఉన్న మిలటరీ ఆఫీసరు.

తనను కొట్టినప్పుడెల్లా అతను కొట్టిన వానివైపు తిరిగి 'నాయనలారా! నాయందు కరుణ చూపండి' అని బహు బాధగా దీనంగా అరున్తున్నాడు. హృదయవిదారకంగా అరుస్తున్నాడు. ఆ నాయనలకు ఏమాత్రం జాలికలగటం లేదు. నా ముందు నిలుచున్న ఓ సిపాయి తన కర్ర పైకెత్తి బలంగా అతని తలమీద బాదాడు. అవతల నుండి మరియొక కర్ర అతని తలమీద పడింది. లెరింకా తండ్రి కొంచెం నడిచి అతని దగ్గరికి వచ్చి గాలి గట్టిగా పీల్చి ఆ సిపాయిని కోపంగా చూసి 'గట్టిగా కొట్టు' అని చెప్పి నడిచాడు. ఆ గుంపు నా ముందుగా నడిచి వెళ్ళారు. వారి వెనుకభాగం చూసి నాప్రక్కనున్న వ్యక్తి 'అయ్యో దేవుడా!' అని అరిచాడు.

దెబ్బల వర్షం, ఆ దీనుడిమీద పడుతూనే ఉన్నాయి. ఆ ఆఫీసరు ఓ సిపాయి ఎదురుగా నిలబడ్డాడు. 'అతని నెలా కొట్టాలో నీకు నేర్పుతాను, నీవు కొడుతున్నావా? ఇతనిని బుజ్జగిస్తున్నావా?' అని అరిచాడు.

అలా చెప్పి తన బలమైన చేతిని పైకెత్తి బలహీనుడు రక్తంలేనివాడు భయపడి వణుకుతున్న సిపాయి మెడమీద తన కర్రతో బాదాడు. 'ఈ విధంగా కొట్టాలి' అన్నాడు. 'కొత్త కర్రను తెండి' అని అరుస్తూ తల చుట్టూ త్రిప్పుతూ నన్ను చూచాడు. నేనెవరో తనకి తెలియనట్లుగా ముఖం పెట్టి కోపంగా తల త్రిప్పుకొని వెళ్ళాడు.

నేను భరించలేని సిగ్గుతో కృంగిపోయాను. అప్పుడు నేనెటువైపు చూడాలో నాకు తెలియలేదు. నేనేదో హీనమైన తప్పు చేస్తూ పట్టుపడిన వానివలె భావించాను. నా చూపు వాలిపోయింది. త్వరగా ఇంటికి వచ్చాను. రాత్రంతా ఆ డ్రమ్ములు నా చెవిలో మ్రోగుతూనే ఉన్నాయి. నాయనలారా! నన్ను కరుణించండి అన్న ఏడుపు, ఇలానా కొట్టేది? ఇలానా కొట్టేది? అనిన ఆఫీసరు మాటలు వినబడుతున్నాయి. నా శరీరం కృంగిపోయింది. ఒళ్ళంతా వేడిగా జ్వరము వచ్చినట్లు ఉన్నది. నేను ఇంటికి వచ్చేదారిలో చాలాసార్లు నిలచి ఆ హృదయవిదారకమైన దృశ్యం చూచాను. నేను దారిలోనే నేలమీద పడిపోతానేమో అనుకున్నాను.

నేను ఇంటికి ఎలా చేరానో ఎలా పడుకున్నానో నాకు తెలియదు. అయితే నేను నిద్రపోయే సమయానికి నేను చూసిన దృశ్యము మరలా నా ముందు నిలుచుంది. నేను లేచి నిలుచున్నాను. ఆ ఆఫీసరుకు ఏమి తెలుసో అది నాకు తెలియదు. నాకు తెలిస్తే ఇంత వేదన ఉండదేమో అనుకున్నాను. నేను ఎంత ఆలోచించినా ఆ ఆఫీసరుకు తెలిసినది నాకు తెలియలేదు. నాకు నిద్రరాలేదు. ఒక స్నేహితుని పిలచి త్రాగుతూనే రాత్రి వరకు గడిపారు. నేను చూసిన ఆ దృశ్యము దుర్మార్గమైనది అనుకుంటున్నానా? కాదు, నేనెన్నడు ఇందులోని యదార్ధత కనుక్కోలేకపోయాను. తర్వాత నేను మిలటరీలో కాని, సివిల్‌లో కాని ఉద్యోగం చెయ్యలేననే నిర్ణయానికి వచ్చాను.

"ఔను! నువ్వెంత పనికిమాలిన వాడివయ్యానో మాకు తెలుసు. ఒకవేళ ఆ సంగతులు చూచిన వారెవరైనా, నీలాగ అయ్యేవాళ్ళు ఎందరు?" అని రమేష్ అడిగాడు.

"అదంతా అనవసరం" అన్నాడు ఇవాన్.

"అది సరే! నీప్రేమ వ్యవహారం ఏమయింది?" అని అడిగాడు మావాడు.

''నా ప్రేమా? ఆ రోజునుండి అది నీరసించిపోయింది. ఎప్పుడైనా ఆమె ప్రేమగా మృదువుగా కండ్లలో మెరుపుతో నవ్వితే వెంటనే పెరేడ్ గ్రౌండ్‌లోని వాళ్ళ నాన్న గుర్తుకు వస్తాడు. వెంటనే నాకు హృదయవిదారకమైన ఆ సన్నివేశం గుర్తుకు వస్తుంది. అందుకని ఆమెను చూడటం తగ్గించాను. ఆ విధంగా నా ప్రేమ చల్లారిపోయింది."

"అవును! అటువంటి సన్నివేశములు సంభవించి మన జీవితాన్ని నీరుగార్చుతాయి. ఒక మనిషి జీవితం పూర్తిగా మలుపు తిరుగుతుంది" అన్నాడు ఇవాన్.

# క్రైస్తవులు భయపడతగునా? 4

సంఖ్యా కాండము 14:22-24,30.

**22 - నేను ఐగుప్తులోను అరణ్యములోను చేసిన సూచకక్రియలను నా మహిమను చూచిన ఈ మనుష్యులందరు ఈ పదిమారులు నా మాట వినక నన్ను పరిశోధించిరి.**

**23-కాగా వారి పితరులకు ప్రమాణ పూర్వకముగా నేనిచ్చిన దేశమును వారు చూడనే చూడరు. నన్ను అలక్ష్యము చేసిన వారిలో ఎవరును దానిని చూడరు.**

**24-నా సేవకుడైన కాలేబు మంచి మనస్సు కలిగి పూర్ణ మనస్సుతో నన్ను అనుసరించిన హేతువు చేత అతడు పోయిన దేశములో అతని ప్రవేశపెట్టెదను.**

**30- యెపున్నె కుమారుడైన కాలేబును నూను కుమారుడైన యెహోషువయు తప్ప మిమ్మును నివశింపజేయుదునని నేను ప్రమాణము చేసిన దేశమును మీలో ఎవరును మీలో ఎవరును ప్రవేశింపరు. ఇది నిశ్చయము.**

చెడ్డ సమాచారము తెచ్చిన ఆ పదిమంది వేగులు - ఆ దేశప్రజలు ప్రక్కన మేము మిడుతలవలె ఉంటిమి అన్నారు. అందువలన వారు ఆ దేశమును స్వాధీనపరచుకొనలేమని నమ్మారు. అయితే కాలేబు యెహోషువ మాత్రం దేవుడు మన పక్షమున ఉన్నాడు. కనుక ప్రత్యర్థుల దేశస్థితి ఎందునా అడ్డం కాదన్నారు.

విశ్వాసముతో కూడిన ఆత్మ గల ఆ ఇద్దరి యొక్క నివేదిక ఇలా ఉన్నది.

సంఖ్యాకాండము 13:30

**30- కాలేబు మోషే యెదుట మనుష్యులను నిమ్మళపరచి - మనము నిశ్చయముగా వెళ్ళుదము దాని స్వాధీనపరచుకొందము. దాని జయించుటకు మన శక్తి చాలును అనెను.**

మిగిలిన పదిమంది వేగులకంటే కాలేబు యెహోషువ ఓ ప్రత్యేకమైన ఆత్మ కలిగియుండుట మీరు చూస్తున్నారా? దేవుని వాగ్దాన దేశములో ప్రవేశించి ఆయన దీవెనలను అనుభవించుటకు బదులుగా అక్కడ మనము మరణిస్తామని ఇశ్రాయేలీయులు పదిమంది గూఢాచారులు తెచ్చిన చెడ్డవార్తనే నమ్మారు. దేవుడు మనకు తోడైయున్నందున ఆ దేశమును మనము స్వాధీనపరచుకుంటాము అని విశ్వాస ఆత్మ కలిగిన ఆ ఇద్దరు ఇచ్చిన సాక్ష్యమును ప్రజలు నమ్మలేదు.

ఆ దేశములో ఉన్న ఉన్నత దేహులైన శత్రువుల విషయములో ఏమి చెయ్యాలోదేవునికి తెలుసును అనే విషయం ఆలోచించకుండా వారు భయమునకు బానిసలైనారు. వీరి తరువాత తరం నలభై సంవత్సరముల తర్వాత ఆ దేశములో ప్రవేశించినపుడు దేవుడు తన మానవాతీత శక్తులతో వారిని నిర్మూలించాడు. మనల్ని ఎలాగు కాపాడుతూ విడుదల కలుగుజేయవలెనో దేవునికి తెలియును.

ఈ క్రింది వాక్యము మనకు చెప్పుచున్నట్లుగా దేవుడు తన వాగ్దానములను నెరవేర్చుచూ మనలను కాపాడుతుంటాడు అనే సత్యాన్ని విశ్వసించుటలో మనందరము విశ్వసించాలి.

సామెతలు 29:25

**25- భయపడుట వలన మనుష్యులకు ఉరి వచ్చును.**

యెహోవా యందు నమ్మికయుంచువాడు సురక్షితముగా నుండును. భయపడే ఆత్మకు బానిసలైన ఇశ్రాయేలీయులు వారి గుడారాలములోకి వెళ్ళి రాత్రంతా ఏడుస్తూనే ఉన్నారని బైబిలు గ్రంధము చెప్పుచున్నది. భయపడే ఆత్మ ప్రతిచోట వ్యాపించింది. అది దేవునికి బాధ కలిగించింది. వారెన్నడును వాగ్దానభూమిలో ప్రవేశింపరని ఆయన కోపముతో ప్రతిజ్ఞ చేశాడు. ఈ విషయాన్ని సంఖ్యా కాండము 13:14 అధ్యాయములలో మీరు చదవండి. సమ్మతించటము అనగా దానికి బానిస కావటం అన్నమాట. అలానే సాతానుకు బానిస అనుటయు అతను నిన్ను బానిసగానే కాక బంధించి

యుంచుటాడు. అట్లయితే మీరెన్నటికిని భయపడరాదని బోధించే దేవుని వాక్య భాగాలను గ్రహించండి. దేవుని వాక్యాన్ని ధ్యానించటంలోను జ్ఞాపకము పెట్టుకొంటే నీ సమస్యలకు దేవుడు ఓ నిలుపుదలను కలిగిస్తాడు.

భయానికి లోబడటమంటే సాతానుకు వాని శక్తులకు మన హృదయములలోని దారి తెరవటమే. నిన్ను అంతా అవి ఆవరించుకుంటాయి. నీ మెదడు ఒక అయస్కాంతము వంటిది. నీ పరిస్థితులలో నీవేమి ఆలోచిస్తావో నీ మెదడుకు ఆలోచించటానికి నీవేమి ఇస్తావో అవన్నీ నీ మెదడులోకి ప్రవేశిస్తాయి. చెడు ఆలోచనలు ఆలోచించటము నీ జీవితంలోకి దేవునికి ఇష్టంలేని విషయాలు నీలో ప్రవేశించ టానికి మార్గము. ఇది ఆధ్యాత్మిక చట్టము. అయస్కాంతము ఎలక్ట్రానిక్ శక్తి వలన పనిచేస్తుంది. అదేవిధంగా నీ ఆలోచనలు ఎలక్ట్రానిక్‌గా పనిచేస్తాయి. మనిషి దేని గురించి ఆలోచిస్తాడో దానిని చేస్తాడు. (సామెతలు 23:7) ఆవిధముగా నీ ఆలోచనలు నిన్ను అదేవిధముగా బయటకు తెస్తాయి. దేవుని యందలి విశ్వాసముతో – విశ్వాసమును గురించి ఆలోచించు పరిశుద్ధ దూతలు నీలో పని చెయ్యటానికి అనుమతిని ఇవ్వు – భయపెట్టే ఆలోచనలు ఆలోచిస్తే దుష్టాత్మలైనవి నిన్ను నాశనము చేయ ప్రవేశిస్తాయి. ఇక నీ ఇష్టము ఎందుకంటే నీ జీవిత నావకు నీవే నాయకుడవు. ఎట్లగయితే నేమి నీ ఆలోచనలే నిన్ను నడిపిస్తాయి. అవి మంచివి అయితే మంచి మార్గములోనికి చెడువి అయితే చెడు మార్గములోనికి నడిపిస్తాయి.

## స్థంభన నుండి రూపాంతరము

భయపడకుండ ఉండటానికి నీవు నిలుపు చేయబడగల పని నీకు తెలుసా? ఇశ్రాయేలీయులు జనసముదాయముగా అడవిలో ఉన్నప్పుడు అద్భుత కార్యములు చూచి కూడా భయములో భయాందోళనలో ఉండటము నేర్చుకున్నారు. విశ్వాసము నేర్చుకోలేదు. ఇరవై అద్భుత ఆశ్చర్యకార్యములు చూచిన జనాంగము విశ్వాసములో అనుభవము పొందారని అనుకొంటారా? కాని అలా జరుగలేదు. వారు భయపడ టానికే లొంగిపోయారు. కాని విశ్వాసానికి తావీయలేదు. ఐగుప్తులో వారు భయపడటానికి శిక్షణ పొందియున్నారు. వారి జీవనోపాధి గొప్ప హింసల మధ్య సాగింది. వారి హృదయాలు భయాందోళనలతో నిండి ఉండుట వలన వారు ఎప్పుడూ భయపడ్తూ ఉన్నారు.

హృదయములో నిండియుండు దానిని బట్టి ఒకని నోరు మాట్లాడును అని యేసుప్రభువు చెప్పారు. (లూకా 6:45)

నీవు దేనిలోనైనా ప్రత్యేక శిక్షణ పొంది యుంటే అదేవిధముగా మరియొక దానిలో కూడా తర్ఫీదు పొంద గలవని గ్రహించు. ఈ పాఠము సారాంశము అందుకొరకే.

మనము విశ్వాస ఆత్మను సంపాదించుకొనవలెనన్న తాత్పర్యము కలిగియున్నాము కాని భయము విషయము కాదు. ఒక సమస్య ఉత్పన్నమైనపుడు పరిస్థితులను సరిగా ఆకలింపు చేసుకోకుండా భయపడకుండా ఏడ్వకుండా దేవుని వాక్యమును ధ్యానిస్తూ ఆయన మన పక్షమున ఉన్నారని నమ్ముచూ జీవించటానికి మనం అలవాటు చేసుకోవాలి. ఎందుకంటే నిజంగానే ఆయన మన పక్షమున ఉన్నారు. నేను భయపడను కాని ఏదో ఒక అద్భుతము జరగవలసి ఉంటే అదే జరుగుతుందని నమ్ముతాను. కాని నేను భయపడను.

కీర్తనలు 118:6-9

**6- యెహోవా నా పక్షమున ఉన్నాడు. నేను భయపడను. నరులు నాకేమి చేయగలరు?**

**7- యెహోవా నా పక్షము వహించినాకు సహకారియై యున్నాడు. నా శత్రువులవిషయమైన నా కోరిక నెరవేరుట చూచెదను.**

**8- మనుష్యులను నమ్ముకొనుట కంటే యెహోవాను ఆశ్రయించుట మేలు**

**9- రాజులను నమ్ముకొనుట కంటె యోహోవాను ఆశ్రయించుట మేలు.**

నీ తరపున దేవుడు గొప్ప అద్భుతములు జరిగించు టకు నీవేమి విశ్వాస వీరుడవైయుండ నవసరము లేదు. నీవు చేయవలసినదల్లా దేవుని వాక్యము యదార్థమని నమ్మి దాని ప్రకారం నడుచుకోవటమే. దేవునితో నీ నడతలు నీవు

పూర్తిగా సామర్ధ్యము పొంది యుండకపోతే దేవుడు నీ బలహీనతను తీసుకొని నడిపిస్తాడు. నీకున్న జ్ఞానము దేవుని గూర్చిన తెలివితేటల వలన కాదు దేవుడు నీలో పనిచేస్తున్నది – ఇది విశ్వాసమై ఆత్మ – యేసుప్రభువు లేనప్పుడు అనగా పాతనిబంధన కాలములో ఆయన గూర్చిన అనుభవజ్ఞానము లేనప్పుడు పాతనిబంధనలోని వ్యక్తులు ఒకరి తర్వాత ఒకరిని గురించి క్రొత్తనిబంధనలోని హెబ్రీయులకు వ్రాసిన పత్రిక పదకొండవ అధ్యాయములో వారు విశ్వామైన ఆత్మను కలిగి ఉన్నారని వివరించి ఉన్నది. చాలామందికి దేవునితో ఎక్కువ సంబంధాలు ఉన్నట్లు కనిపించకపోయినా వారికి విశ్వాసమైన ఆత్మ కలిగి ఉండిరి. 1కొరింథి 12లో పౌలుగారు విశ్వాస మనునది నీ మీదికి వచ్చినపుడు నీవు నమ్మకుండా ఉండలేవు. నీవు భయానక వాతావరణంలో చిక్కుపడి నపుడు లేక దానిని గెలిచి బయట పడటానికి దేవుడు మానవాతీత శక్తితో నీ తరపున పనిచేసి నీకు విడుదల ఇస్తాడు.

విశ్వాస ఆత్మను కలిగియుండి దాని అభివృద్ధి చేసుకొనినందుకు ముఖ్యమైన పద్ధతి ఏదనగా – నాకు విశ్వాస ఆత్మ ఉన్నది నన్ను ఎవరూ కదిలించలేరని పెద్దగా అరచి చెప్పుటయే నిన్ను నీవు భయపడకుండా ఉండే విధంగా తీర్మానించుకొనినపుడు భయమును అడ్డగించగలవు.

భయపడకూడదని నీవు నిశ్చయించుకొనినపుడు భయాన్ని పారద్రోలగలవు. కాలేబు యెహోషువ నడచినట్లుగా ప్రభువు మన ఆలోచనలను క్రొత్తవిగా చేయటానికి ఆయన వేచి ఉన్నాడు. వారిని నలభై సంవత్సరములు ప్రత్యేక పరచి మిగిలిన వారంతా అరణ్యములో రాలిపోయేంతవరకు వేచి తర్వాత వారిద్దరిని వాగ్ధాన భూమిలోకి తీసుకొని వెళ్ళాడు. ఆ దేశములో ఉన్నత దేహులను చూడవద్దు కాని కాలేబు యెహోషువ చూసినట్లు బలమైన గొప్పవైన ద్రాక్షాగెలవైపు చూడండి. దేవుడు వాగ్ధాగ భూమిలోనికి నడిపిస్తున్నాడని తెలుసుకొనిన ఇద్దరు విశ్వాసముతో మాట్లాడారు. ఆ ఉన్నత దేహులకు జీవముగల దేవుడు లేడు. వారి కొరకు పనిచేసే దేవుడు లేడు కనుక వారు మనకు ఆహారము అవుతారు అని అన్నారు.

నలభై సంవత్సరాలు అరణ్యములో నివశించినను వారి విశ్వాస ఆత్మ తగ్గిపోలేదు. వాగ్ధాన భూమిలో ప్రవేశించిన తర్వాత ఇది నా పర్వతము నేను ఆ ఉన్నత దేహుల వద్దనుండి దీనిని తీసుకొనగలను అన్నాడు కాలేబు. దేవుడు ఈ భూమిని వారి కిచ్చాడని చెప్పిన మాటను బట్టి అతను తన దృష్టిని దేవుని మీద నుండి మళ్ళించనందున అతను విశ్వాసాన్ని కాపాడుకున్నారు. అందువలన కాలేబు ఓ మంచి పేరున్న భూమి యెరూషలేమునకు ప్రక్కనే లభించినది. మన దేవుని మాటలను దేవుని సన్నిధిని విశ్వసించినపుడు ఆయన ఎప్పుడు మానవాతీత క్రియలు జరిపిస్తుంటారు.

విశ్వాస ఆత్మ యాంత్రికమైనది కాదు. లేక ఏదో ఒక సిద్ధాంతపరమైనది కాదు. ఎవరో ప్రారంభించి ముగించిన విషయాన్ని నెరవేర్చటం కాదు. ఇది దేవుని వాక్యాన్ని నీ ఆత్మలోనికి తీసుకొని నీ స్వంత విశ్వాసముతో దేవుడు అబద్ధమాడడని – వ్యక్తులను ప్రత్యేకించి ప్రేమించరని నిరూపించటము.

నీవు దేవునితో వ్యక్తిగత ఆరాధన కలిగియుండి ఆయన సన్నిధిలో ధ్యానము చేస్తూ ఉండిన నీ హృదయాన్ని విశ్వాస ఆత్మలో స్థిరపరచబడుతావు. నీవు ఎంత ఎక్కువ సమయము ఆయనతో గడుపుతావో అంతవేగంగా విశ్వాస ఆత్మను అభివృద్ధి పరచుకొని కీర్తనాకారుడు ధృడముగా చెప్పినట్లు – "నా ఆత్మ నిశ్చలముగా ఉన్నది కనుక దుర్వార్తకు జడియను అంటావు"

కీర్తన 112:7,8

**7– వాని హృదయము యెహోవాను ఆశ్రయించి స్థిరముగా ఉండును. వాడు దుర్వార్తకు జడియడు.**

**8– కాని మనసు స్థిరముగా నుండును. తన శత్రువుల విషయమైన తన కోరిక నెరవేరు వరకు వాడు భయపడడు.**

కీర్తనాకారుని వలె మాట్లాడి దేవుడు ఇంతకుముందు నా కొరకు సమస్తము సమకూర్చాడు. ఇప్పుడు కూడా అదేవిధంగా చేస్తాడు అని బిగ్గరగా చెప్పి నీవు కొత్త విశ్వాసియైనను వృద్ధునివైనను విశ్వాస ఆత్మను అభివృద్ధి చేసుకొనుటకు ధర్మశాస్త్రములో నుండి నీవు నేర్చుకొనిన

విషయాలను నీకొరకు ఏర్పరచబడిన వాక్యమును విశ్వాస ఆత్మతో బిగ్గరగా నీకు నీవే ప్రకటించు.

పిరికి ఆత్మ సాతాను యొక్క ఫలవంతమైన పనిముట్టు.

విశ్వాసమును ప్రదర్శించటము ద్వారా ఫలితమును పొందలేము. భయమును గూర్చిన సమస్యలు నీకుంటే ఏ మాత్రము సిగ్గుపడవద్దు. ఎందుకంటే నీవున్న పరిస్థితులలో ప్రతి ఒక్కరు ఎప్పుడో ఒకప్పుడు ఉన్నవారే. దేవుని నమ్మికమైన వాగ్దానములను గురించి ధ్యానిస్తూ ఆలోచిస్తూ ఉంటే అవి తప్పక నెరవేరుతాయి.దేవుని ఆశ్చర్యక్రియల విషయములో నీకున్న నమ్మికము గల వారితోనే నీవు కలసిమెలసి ఉండు. అదే సమయములో విశ్వాసమును పెంచుకోవలెనన్న తృష్ణ లేని ప్రజల మధ్యన సమయము వెళ్ళబుచ్చవద్దు. నీవు గొప్ప యుద్ధ సైనికుడివి కావాలని కోరుటలేదు. నీవు విశ్వాస వీరునిగా ఉండాలని కోరుకుంటున్నావు. ఈ విషయములో నీ కుటుంబము నీతో సహకరించకపోతే నీవు ఒంటరి ప్రార్థనలో కాలము వెళ్ళబుచ్చు.

ఒంటరిగా ఉండటము చాలా మంచిది. అలా ఉన్నప్పుడే దేవుని సన్నిధిలో ఒంటరిగా ఆయనతో సహవాసము కలిగియుండవచ్చును. మరొక దారిలో దానిని పొందలేము. ఆయనకు చేరువయ్యేకొలది నీ విడుదల శీఘ్రమవుతుంది. తనను వెదకేవారెవరైనను సరే విశ్వాస చట్టము ప్రకారముగానే ఆయన వారికనుగ్రహించును. ఇప్పుడు నీవేమి చేస్తున్నావంటే భయాన్ని విశ్వాసముతో తొలగిస్తున్నావు. ఆయనతో నీకు సాన్నిహిత్యము పెరిగేకొలది ఆయనను ప్రేమించటము హెచ్చవుతుంది. నీ యెడల ఆయన ప్రేమ సిలువలో విడుదల గ్రహించినపుడు అది మరి విస్తారముగా ప్రభలమవుతుంది. నీవు నేను దేవుని పిల్లలమగుటకు అపరాధ పరిహారార్ధముగా తన జీవితాన్ని ఇచ్చిన తర్వాత యేసు ఇంక ఏమి చెయ్యడు. 1యోహాను 5:18 ప్రకారము ఆయన ప్రేమ మన భయాన్ని పోగొట్టుతున్నది. ఆ కారణము చేత మనం ఎంతో ఎంతో సమయము ఆయన సన్నిధిలో గడుపవలసి ఉన్నది. ప్రార్థన ఆరాధన ద్వారానే దేవుని యెడల మన ప్రేమ వృద్ధిచెందును.

ఈ భూమిమీద ఆయన శాంతి ఉంచి యేసు ఈ భూమిని వదలివెళ్ళారు. సాతానుకు కాని అతని క్రియలకు కాని ఆయన ఎన్నడు భయపడలేదు. మన స్థానములో ఆయన నిలువబడటము అనేది యేసుకు అది కష్టమైన పని. ఆ స్థితిలో ఆయన సాతానుచే శిక్షింపబడటానికి సంసిద్ధుడై యుండాలి. అంతేకాక సాతను శిక్షకు సిలువలో నిలచిన యేసు మన పాత శిక్షను ఒంటరిగా భరించుటకు తండ్రి యొద్ద నుండి పరిశుద్ధాత్ముడి నుండి దూరమవుతాడు. ఒంటరిగా పాపశిక్షను భరించవలసి యున్నది. తండ్రికి దూరమవటము అనేది ఆయనను కృంగదీస్తుంది. తండ్రి చిత్తానికి లోబడుతూనే శిక్ష అనుభవించటము అనేది బాధాకరమైన విషయం. ఆ విషయం యేసుకు అశాంతి రేపుచున్నది. ఆ అమిత భారమైన కష్టాల్ని తీసుకోవటానికి యేసు భయపడలేదు. ఎందుకంటే తన తండ్రి తనను పాతాళములో వదలడని ఆయనకు తెలుసు.

మానవుల యెడల ఆయనకున్న ప్రేమ ఆయనకున్న అన్ని భయాందోళనలను నెట్టిపడవేసింది. ఇందునుబట్టి మనకున్న ప్రేమావేశమును హెచ్చించవలసియున్నది. ఈ ఒక్క ప్రక్రియ మాత్రమే మనలను సాతాను శక్తినుండి విముక్తి కలుగజేస్తుంది. తన యొక్క శాంతిని యేసు మనకు అనుగ్రహించి యున్నాడు.

ఆ శాంతి మనలను ప్రతిష్టించినందున భయమును పారద్రోలగల శక్తిని పొందియున్నాము. భయము ఎప్పుడైతే తొలగిపోతుందో వెంటనే సాతాను యొక్క శక్తులన్ని మన యెడల నీరసించిపోతాయి. వేరే పద్ధతి అతనికి ఏమి లేదు. ఈ విషయము ఆ విషయము నాకు రాబోయే పరిస్థితులలో మనం ఊహించిన పరిస్థితుల విషయములు మనల్ని భయభ్రాంతులను చేయుటయే సాతానుడు మనమీద దండెత్తడానికి కారణమైయున్నది. యేసుని శాంతిని మనమెట్లు పొందగలము? రెండుసార్లు ఆయన మనకీ విషయం చెప్పాడు.

**(సశేషం)**

# తన ఇల్లు కట్టును



శ్రీమతి కె. రేచల్ జోసఫ్,
హన్నా ఉమెన్స్ ప్రెసిడెంట్

ప్రపంచంలో ప్రతి మనిషి ఇంటిలోనే నివశిస్తాడు. అది బంగళా కావచ్చు, మిద్దె కావచ్చు ఇంకా ఏదైనా ఒక ఆశ్రయమైన ప్రదేశము కావచ్చు. వీటన్నిటిని ఇల్లు అంటాము.

ఈ ఇల్లు తన కుటుంబమునకు ఏర్పాటు చేయవలసిన బాధ్యత అనాదిగా పురుషునిదే అయింది. ఇంటి యజమాని యొక్క ఆర్థిక స్తోమతను బట్టి ఇల్లు ఏర్పరచబడు చున్నది.

జ్ఞానియైన సొలొమోను నివశించుటకు తను ఏర్పాటు చేసికొనిన ఇల్లు నేటి వరకు ప్రపంచములో ఏ మానవుడు ఏర్పరచలేదు. అయినప్పటికి 'ఇల్లు' లేక గృహ నివాసము కట్టునది స్త్రీ అని ఆయన వ్రాసి యున్నాడు. ఆది నుండి స్త్రీ సర్వస్వతంత్రురాలు కాదు. ఇల్లు కట్టినా, దేవాలయము కట్టినా, సామ్రాజ్యము స్థాపించినా అందుకు అర్హత పురుషుడే వహించి యున్నాడు.

జ్ఞానవంతురాలు తన ఇల్లు కట్టును అని సొలొమోను వ్రాసియున్నాడు. మనము చూసే ఇల్లు అది ఏ పరిమాణములో, ఏ స్థితిలో ఉన్ననూ. నిజమైన ఇల్లు అందు నివశించే భర్త, భార్య, పిల్లల పరివర్తన బట్టి ఉంటుంది. ఈ పరివర్తన మీదనే ఆ ఇల్లు కట్టబడుతుంది.

ఆ ఇల్లు కట్టవలసిన బాధ్యత దేవుడు స్త్రీ యొక్క బాధ్యతగా ఏర్పరచాడు. నేడు మనము నివశించే ఇల్లు సంతోష, సమాధానాలతో ఉండవలెనన్న ఆ ఇంటి యజమానురాలి బాధ్యతగా దేవుడు ఏర్పరచాడు. ఈ బాధ్యత నెరవేర్పులో అనగా ఈ ఇల్లు కట్టే బాధ్యత దేవుడు కేవలం ఆ ఇంటి యజమానురాలికి అప్పగించాడు.

ఈ బాధ్యత జయకరముగా నెరవేర్చుటకు ఆమెకు ఉండవలసిన అర్హత జ్ఞానము. ఈ జ్ఞానము స్త్రీ యొక్క విద్యార్హత కాని, ధనసమృద్ధి కాని కలుగజేయ లేదు. జ్ఞానము కలిగిన స్త్రీ జ్ఞానవంతురాలు.


యెహోవాయందు భయభక్తులు కలిగి యుండు టయే జ్ఞానమునకు మూలము. యెహోవాయే జ్ఞానమిచ్చు వాడు. తెలివియు, వివేచనయు ఆయన నోట నుండి వచ్చును.

కనుక ప్రతి ఇంటి యజమానురాలు తన ఇల్లు కట్టుకొనుటకు దేవుని ఆశ్రయించుట అవసరము. బైబిలు గ్రంథములో అటువంటి స్త్రీల చరిత్రలు మనము చూస్తాము. అందు ప్రథమముగా..

మోషే భార్యయైన సిప్పోరాను చూడవచ్చు. ఈమె మిద్యానీయురాలైననూ దేవుని విశ్వాసియైన మోషే భార్య అయిన తర్వాత దేవుని వెదకి ఆమె జ్ఞానము సంపాదించుకొనినది. అందువలన తన పెనిమిటి ఇద్దరు మగపిల్లలతో ఐగుప్తు నుండి ప్రయాణించే సమయంలో సత్రములో యెహోవా అతనిని ఎదుర్కొని అతని చంపచూడగా జ్ఞానవంతురాలైన సిప్పోరా వాడిగల రాయి తీసికొని తన కుమారునికి సున్నతి చేసి అతని పాదముల యొద్ద అది పడవేసి నిజముగా నీవు నాకు రక్తసంబంధమైన పెనిమిటివైతివనెను. అంతట ఆయన అతనిని విడిచెను. అప్పుడు ఆమె ఈ సున్నతిని బట్టి నీవు నాకు రక్త సంబంధమైన పెనిమిటి వైతివనెను.

ఈసంఘటనను మనము చదివేటప్పుడు అన్యురాలైన సిప్పోరా దేవుని విశ్వాసియైన తన భర్తద్వారా దేవుని సంగతులు గ్రహించి, సున్నతి కార్యక్రమము యొక్క ప్రాముఖ్యత గుర్తించి నందువలన జ్ఞాన వంతురాలై నందున తన ఇల్లు కట్టుకొనగలిగింది.

# చిన్నపిల్లల పేజి




బ్రూస్‌కి సముద్రమన్నా పడవలన్నా చాలా యిష్టం. అలా సముద్ర తీరానికి వెళ్ళి దినమంతా ఆ పడవలు అలా వెళ్తూ వస్తూ వుంటే చూడటం అతనికి ఎంతో సరదా. అతడు తన తల్లిదండ్రులతో ఒక పెద్ద సరస్సు వున్న పట్టణంలో నివసించేవాడు. ఇక ఎప్పటికైనా తన స్వంత పడవను ఆ నీలి సరస్సులో నడిపించాలని ఒక పెద్ద కోరిక.

ఒకరోజు అతని తండ్రి బ్రూస్‌ని పిలిచి "నీవు ఒక పడవను ఎందుకు చేయవు?" అని అడిగాడు. "మరి నీక్కావలసిన వస్తువులన్నీ ఇస్తాను, నా షాపులో నీ పడవను తయారు చేసుకోవచ్చు" అని చెప్పాడు. ఈ మాటలు ఆ అబ్బాయికి చాలా సంతోషాన్నిచ్చాయి. త్వరలోనే బ్రూస్ ఒక చక్కని పడవను తయారు చేశాడు. దానిని ఎర్రరంగుతో, నీలం రంగుతో అందంగా తయారుచేశాడు. దానికి చక్కని తెల్లని తెరచాపలు దించి, దాని మీద తన దేశపు పతాకాన్ని కూడా అమర్చాడు. ఆ పడవలో మనుష్యులు కూర్చోడానికి వీలు లేదు. కానీ ఒక పెద్ద తాడుతో దాన్ని కట్టి ఆ సరస్సు మీద విహరింప చేసేవాడు. ఆ అబ్బాయి తన పడవతో ఆ సరస్సుకు వెళ్ళి, తను ఈత కొడుతూ, ఆ పడవకు ఒక తాడు కట్టి అటూ ఇటు లాగుతూ సరదాగా, ఎంతో గర్వంగా, ఆనందంగా ఆడుకుంటూ ఉన్నాడు.

ఆ సమయంలో ఒక పెద్ద అగ్నిప్రమాదం జరిగింది. దూరంగా ఫైర్ ఇంజన్ల మోత వినబడింది. బ్రూస్ గబగబా ఆ పడవను తాడుతో కట్టి నలుగురితో పాటు ప్రమాదం జరిగిన ఆ స్థలానికి వెళ్ళాడు. అది చాలా పెద్ద అగ్నిప్రమాదం. ఒక వీధి వీధంతా ప్రమాదంలో తగలబడి పోయింది. బ్రూస్ అందరితో పాటు అక్కడే నిలబడి చూస్తూ మాన్పడిపోయాడు. చివరికి ఎలాగో ఇంటిముఖం పట్టాడు. తన పడవ గుర్తుకొచ్చింది. పరుగెత్తు చెరువు గట్టుకు వెళ్ళాడు. కాని పాపం, తను కట్టేసిన చోట ఆ పడవ కనబడలేదు. ఎక్కడైనా దొరుకుతుందేమోనని ఆ చెరువు గట్టంతా తన ఎర్ర నీలి పడవ కోసం వెదికాడు. కాని ఆశ నిరాశే అయ్యింది. వాళ్ళ నాన్న వాడి ఏడుపు చూడలేక "పోనీ మరో పడవ కొందాంలే" అన్నాడు. "కానీ, అది నేను చేసింది కాదు కదా!" అని వద్దన్నాడు.

అలా కొన్ని వారాలు గడిచాయి. ఒకరోజు బ్రూస్ తన తండ్రితో కలిసి అలా బజారుకు వెళ్ళాడు. దారిలో ఒక దుకాణంలో తన పడవ, అవును తనదే, అచ్చంగా తనదే, అదే ఎరుపు నీలిరంగులు, అవే తెలుపు తెరచాపలు. "నాన్న అదుగో నా పడవ, నాదే నాదే" అంటూ అరిచాడు. "అవునా? నీదేనా నిజంగా?" అని అడిగాడు వాళ్ళ నాన్న.

"అవును నాన్న, చూడు ఆ ముందర వున్న గుర్తు చూశావా" అన్నాడు. "కానీ బ్రూస్, దీనికి వెల కట్టి వుందే? దీనిని అమ్మకానికి పెట్టారు" అన్నాడు వాళ్ళ నాన్న.

సరేనని దుకాణంలోకి వెళ్ళారు ఇద్దరూ. వెంటనే బ్రూస్ "ఏమండీ, ఈ పడవ మీది కాదు" అని అరిచాడు. కాని వాళ్ళ నాన్న నెమ్మదిగా ఆ దుకాణం యజమానితో సంగతంతా వివరించి చెప్పాడు. అప్పుడు ఆ దుకాణం యజమాని వారితో "అయ్యా, ఈ పడవను నేను అగ్నిప్రమాదం జరిగిన రోజు రాత్రి ఓ జాలరి దగ్గర కొన్నాను అని చెప్పి బ్రూస్ వైపు తిరిగి "బాబూ, ఒక పని చెయ్యి, నేను ఆ జాలరికి ఇచ్చిన పైకము నాకు తిరిగి ఇచ్చివేస్తే నేను ఆ పడవను నీకియ్యగలను. అప్పుడు నాకు కూడా నష్టం ఉండదు కదా! ఇది నీకిష్టమేనా!" అని అడిగాడు.

బ్రూస్ మొహంలో వెలిగిన వెలుగే ఆ ప్రశ్నకు సమాధానం. వెంటనే తన స్వహస్తాలతో చేసిన పడవను తన స్వంత డబ్బు వెచ్చించి కొనుకున్నాడు. ఎంతో ప్రేమతో ఆ పడవను తన గుండెలకు హత్తుకొని "నా చిన్ని పడవా, ఇప్పుడు రెండవసారి నా దానివయ్యావు, ఒకసారి నిన్ను చేసినప్పుడు, ఇప్పుడు రెండోసారి నిన్ను వెల యిచ్చి కొన్నప్పుడు" అని ఎంతో సంతోషంతో అన్నాడు. తండ్రి ఈ మాటలు విని కొడుకు ఆనందానికి ఎంతో సంబరపడ్డాడు.

పిల్లలూ, మనమందరము మనల్ని సృజించిన గొప్ప దేవుని నుండి గొఱ్ఱెలవలె తొలగిపోయాము. కాని ఆయన తన ప్రియ కుమారుని పంపి మనల్ని తిరిగి కొనటానికి, తన ప్రశస్తమైన రక్తాన్ని ఆ సిలువ మీద కార్చాడు. కాబట్టి ఇప్పుడు మనం రెండుసార్లు ఆయన వాళ్ళము. మొదట ఆయన మనల్ని సృజించాడు. ఆదికాండము 1:26,27; 2:7. తర్వాత ఆయన మనల్ని పోగొట్టుకున్నాడు. ఆదికాండము 3వ అధ్యాయము, యెషయా 53:6, రోమా 5:12. రెండవసారి మనల్ని తిరిగి కొన్నాడు యోబు 19:25; యోహాను 1:12; ఎఫెసీ.1:17; హెబ్రీ.9:12; 1పేతురు 1:18.

మనం ఎప్పుడైతే క్రీస్తుని మన స్వంత రక్షకునిగా అంగీకరిస్తామో అప్పుడు మనం ఆయన బిడ్డలమై ఆయనకే చెందుతాము. ఒకవేళ ఇంతకు ముందు ప్రభువును అంగీకరించపోతే, ఇప్పుడు మీరు నాతో కలసి ప్రార్థించండి. ప్రియమైన యేసయ్యా, నేను ఎన్నో పాపాలు చేశాను. నన్ను క్షమించండి. నా హృదయంలోకి రండి, నా పాపాల నుండి నన్ను విముక్తుడను చేసి నన్ను నీ బిడ్డగా చేసుకోండి. నన్ను ఇంతగా ప్రేమించినందుకు మీకు వందనాలు. ప్రతిదినం ప్రతిక్షణం నేను నీకు ఇష్టమైన పనులు చేయులాగున, మిమ్మును నా పూర్ణ హృదయముతో ప్రేమించులాగున సహాయం చేయండి, ఆమేన్.

## ప్రకటన

**క్రైస్తవ కథలు, వ్యాసాలు, రచనలు, కవితలు, పాటలు మొదలగునవి మా ప్రియ పాఠకుల నుండి కోరడమైనది. ఆసక్తిగలవారు తమ తమ భావాలను మా పత్రిక ద్వారా పాఠకులకు అందించవచ్చు. ఉత్తమ కథకు ప్రతినెల రూ. 58/- ల నగదు బహుమానం వుంటుంది. క్రైస్తవ కథ ఏదైనా 2 పేజీలకు మించకూడదు.**



# సమస్తము సమకూడి జరుగుచున్నవి

రెవ. డా. జోసఫ్ కొడవటికంటి

లోకములో మీకు శ్రమ కలుగును. అయినను కలవరపడకుడి. నేను లోకమును జయించియున్నాను. యేసుప్రభువు చెప్పినట్లుగా యోహాను సువార్త 16:33లో వ్రాయబడియున్నది. అంటే క్రైస్తవులకు ఈ లోకములో తప్పక శ్ర కలుగతుందని అర్థం. శ్రమ కలిగినప్పటికీ, రక్షకుడైన యేసు వాటిలో మనకు సమాధానము ఇవ్వగలనని వాగ్దానము చేసియున్నాడు. ఆకాశము భూమి గతించినా గతించును గాని యేసు మాటలు గతించవు లూకా 21:33. క్రీస్తునందు విశ్వసించిన వారందరూ ఒక సత్యమును గమనించాలి. మన రక్షకుడైన యేసు ఎంతైనా నమ్మదగినవాడు. వాగ్దానము నెరవేర్చువాడు. మనకు ఎల్లప్పుడు మేలు చేయువాడే గాని కీడు చేయువాడు కాదు. కొన్ని విషయాలు మనకి కీడుగా కనబడినప్పటికీ అవన్నీ చివరికి మేలునకే ముగుస్తాయి.

ఉదాహరణకు: ఎస్తేరు గ్రంథములో యూదుల చరిత్ర మనకు ఎంతో నిదర్శనం. యూదుల అవిధేయతను యెహోయాకీను పరిపాలించినప్పుడు యూదులు అందరిని నెబుకద్నెజరు బానిసలుగా తీసుకెళ్ళాడు. షూషను కోటలో ఆహష్వేరోషు కాలము వరకు అక్కడే జీవించారు. ఎన్నో కష్టాలు అనుభవించారు. ఇంక వారికి మేలు కాలం మొదలైనప్పుడు షూషను కోటలో సంగతులు ఇలా సంభవించాయి.

1) మొట్టమొదటిగా పట్టపురాణి వష్తి ఆ స్థానం నుండి తొలగించబడుట.

2) మొర్దెకై దత్తపుత్రిక హదస్స (ఎస్తేరు) రాణిగా స్వీకరించబడుట.

3) మొర్దెకై రాజును చంపుటకు ప్రయత్నము చేయుచున్న ఇద్దరు షండులను గూర్చి రాణియైన ఎస్తేరుకు తెలియజేసి రాజు ప్రాణమును కాపాడుట.

4) ఇంత గొప్ప మేలు చేసినప్పటికీ రాజ్య సమాచార గ్రంథములో మొర్దెకై పేరు లిఖించబడినప్పటికీ అతనికి ఏ బహుమానము లభించక పోవుట.

5) తన కుమార్తెయైన ఎస్తేరు రాణి అయ్యుండి కూడా మొర్దెకైకి ఏ బహుమానము ఇప్పించక పోవుట.

6) ఒకవేళ మొర్దెకై నిరాశపడి ఉండి ఉండవచ్చు. అయితే మొర్దెకైకి రావలసిన బహుమానమును దేవుడు తగిన సమయమునకు మేలు కలుగజేయుటకై దాచి వుంచాడు.

తనయందు భయభక్తులుగలవారి నిమిత్తము దేవుడు దాచి ఉంచిన మేలు ఎంతో గొప్పది (కీర్తనలు 31:19). ఏమిటి ఇంత అన్యాయం జరుగుతుంది. ఎన్ని చేసినా మనకు తగిన న్యాయము జరుగుటలేదు. మనవారు మంచి అధికారములో ఉండి కూడా మనకు ఏ మేలు జరుగుట లేదు అని ఒకవేళ యూదులు అనుకొని ఉండవచ్చు. ఇప్పటి కాలమున విశ్వాసులు కూడా తమ ఆలోచనల ప్రకారము జరుగకపోయినప్పుడు ఆ విధంగానే అనుకుంటారు. అయితే దేవుని ఆలోచనలు వేరు. ఈ మేలులన్నీ దేవుడు దాచి వుంచుతాడు. సరైన సమయములో వాటిని విడుదల చేస్తాడు.


ఇది ఇలా ఉండగా యూదులకు శత్రువైన హామానును రాజు హెచ్చించి అతని ఆసనమును తన సింహాసనమునకు దగ్గరగా, తక్కిన వాటికంటే ఎత్తుగా చేయించి అందరూ అతనికి నమస్కారము చేయవలెనని ఆజ్ఞాపిస్తాడు. ఈ హామాను దేవునిచేత శపించబడిన అమాలేకీయులలో నుండి వచ్చిన అగాగీయుల తెగవాడు. యూదులకు శత్రువు. ఇప్పుడు ఇది మరి ఎక్కువ కీడుగా కనబడుతుంది. రాజు ప్రాణమును కాపాడిన యూదుల వంశపు వాడును, రాణియైన ఎస్తేరు యొక్క పినతండ్రియు అయిన మొర్దెకైకి రావలసిన ఘనత శత్రువైన హామానుకు ఇవ్వబడింది. ఇది యూదులకు ఎంతో దుర్భరముగాను, అన్యాయముగాను కనబడియుండవచ్చును. అయితే ఇవన్నియు వారికి మేలు కలుగుటకై దేవుడు సమకూర్చుచున్న ఏర్పాట్లు. ఇప్పుడు దేవుడు మొర్దెకైలో ఒక రోషము పుట్టించాడు. ఇతను ఎప్పుడూ రాజనగరు గుమ్మము యొద్ద వుంటూ ఉండేవాడు. హామాను ఆ గుమ్మము నుండి బయటకు వెళ్ళునపుడు, తిరిగి వచ్చునప్పుడు అందరూ వంగి నమస్కారం చేసేవారు. అయితే మొర్దెకై అతని యొద్ద వంగకయు, నమస్కారము చేయకయు వుండెను. తోటి వారు ఇది రాజాజ్ఞ తిరస్కరించటం, అందువలన మరణశిక్ష అని చెప్పినప్పటికీ లెక్క చేయలేదు. ఈ సంగతి హామాను చూసినప్పుడు మిక్కిలి కోపగించుకొని మొర్దెకై ఒక్కడిని సంహరించుట గొప్ప విషయము కాదు, యూదులనందరిని శిశువులు, పశువులతో సహా అందరినీ చంపివేయుటకు రాజు దగ్గర నుండి ఆజ్ఞపొంది తాకీదులను అహష్వేరోషు ఏలుబడిలో వున్న రాజ్యములన్నిటికీ పంపించాడు.

ఇక చూడండి మొర్దెకై పరిస్థితి. తాను దేవుని పక్షముగా వుండి, దేవుని బిడ్డలకు శత్రువైన హామానుకు లొంగనందుకు యూదా జాతికంతటికీ మరణం సంభవించింది. ఇప్పుడు మొర్దెకైని సొంత ప్రజలే నానావిధములుగా దూషించి వుండవచ్చు. ఏమి ఒక నమస్కారం చేస్తే ఇతని సొమ్ము ఏమి పోయింది. మన దేవుడు మనకేమి చేశాడు. ఈ రాజు మనల్ని ఎంతో ప్రేమగానే చూస్తున్నాడు గదా. ఆఖరికి మన పిల్లని కూడా పెళ్ళి చేసుకొని రాణిగా చేశాడు గదా. ఈయన పెద్ద భక్తిపరుడా? పెద్ద రోషముగలవాడా? మాకు అందరికి భక్తిలేదా? మేము మాత్రం ఉపవాస ప్రార్థనలు చేయుట లేదా? దశమభాగము ఇవ్వటం లేదా? ఇప్పుడు చూడు ఈ మొర్దెకైనిబట్టి యూదా జాతి నశించిపోతుంది అని ఎన్ని రకాలుగా దూషించారో. ఎన్ని శాపనార్థాలు పెట్టారో? అయితే మొర్దెకై ఏమీ చలించలేదు. దేవుడు అతని విశ్వాసమును భద్రపరిచాడు, ధైర్యపరిచాడు. యూదులందరికీ ఇది మహా కీడుగా, శాపముగా కనబడుతున్నప్పటికీ ఇది యూదుల మేలు కొరకే అని యూదులు గ్రహించలేదు. అందరూ రోదించారు. ఆ రాజ్యములో ఉన్న యూదులందరూ ఉపవాసముండి మహా దుఃఖములోను, వేదనలోను మునిగి గోనెపట్ట కట్టుకొని బూడిద వేసుకొని రోదించసాగారు. మొర్దెకై కూడా ఆ విధముగానే గోనెపట్ట కట్టుకొని, బూడిద వేసుకొని వీధులలో తిరుగుతూ తమకు జరిగిన అన్యాయమును ఎలుగెత్తి చాటసాగాడు. మొర్దెకై ఎస్తేరుకు ఈ వర్తమానము పంపించాడు ఈ అన్యాయమును గూర్చి ఆ రాజుకు మనవి చేయమని. ఎస్తేరు తనను రాజు నెల రోజుల నుండి చూడలేదని, రాజు పిలువకుండా స్త్రీ కాని, పురుషుడు కాని రాజు సముఖమునకు వెళ్ళినచో బంగారు దండమును చూపినట్లయితే బ్రదుకుతారని, లేనిచో మరణశిక్షకు పాత్రులగుదురు గనుక తాను అశక్తురాలను అని తెలిపింది. ఇవన్నీ కూడా యూదులకు మేము కలుగుటకై జరుగుచున్నవని మనము తెలుసుకొనవలెను. ఇప్పుడు మొర్దెకై ఎస్తేరుతో చెప్పిన మాటలు గమనించండి.

“నీవు ఈ సమయమునుబట్టియే రాజ్యమునకు

**...మిగతా 23వ పేజీలో**

# యౌవనుడా! నీవు ఎక్కడ నిలబడ్డావు?



బ్రదర్ కె. సామ్రాట్

ప్రియమైన **పరిశుద్ధత** పాఠకులకు మా హృదయ పూర్వక వందనములు. **పరిశుద్ధత** అను ఈ క్రైస్తవ ఆధ్యాత్మిక మాసపత్రిక ఎంతో ఉజ్జీవకరంగా క్రైస్తవ పాఠకుల హృదయాలలో నాటుకు పోయింది. ఇందును బట్టి మేము చాలా సంతోషిస్తున్నాము. భవిష్యత్తులో దేవుని కృపను బట్టి ఈ మాస పత్రిక ద్వారా అనేక మంది జీవితాలు ప్రభువు వైపునకు మళ్ళింప బడవలెనని ప్రార్థిస్తున్నాము.

యౌవ్వనం అనేది మనిషి జీవితంలో ఎంతో విలువైనది. ఈ యౌవ్వన ప్రాయంలోనే చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తారు. యేసు ప్రభువు వారి చరిత్ర కూడా యౌవ్వన కాలము నుండి ప్రారంభం అయింది.

యేసు ప్రభువు వారు దేవాలయంలో ఉండి సువార్త లేక దేవుని గూర్చిన మాటలు కొన్ని సత్యాలు తెలియజేయడం చాలా ఆశ్చర్యం కదా! ఈనాడు మనం గమనిస్తే అనేక మంది యౌవ్వనులు ఎక్కడ నిలబడు చున్నారు? ఎటు పరుగెడుతున్నారు? ఎంతో మంది తమ అమూల్యమైన జీవితాలను నాశనం చేసుకుంటు న్నారు. నీవు నిలబడే ప్రతి చోటు నీ గురించి సాక్ష్యము చెపుతుంది. ఎక్కడ చూసిన యౌవ్వనస్తులు కనబడు చున్నారు. ఏ బార్‌షాపులో చూసిన గొడవలు, సినిమాలు, జూదము మరియు వ్యభిచారములు అన్నింటిలో ఉంటారు. కాని దేవుని సన్నిధిలో నిలువ కలుగుచున్నామా?.

దేవుని సన్నిధానములో నిలువలేని జీవితాలు ఎంతో భయంకరం. బైబిలు లేఖనాలలో మనం గమనిస్తే దావీదు దేవుని యందు భక్తి కలిగినవాడు. అయితే యుద్ధ సమయమున తన సైన్యములో నిలువలేదు. రాజులు యుద్ధముచేయు సమయము నందు విశ్రాంతి పొందు చుండెను .అప్పుడు పాపము చేయవలసి వచ్చెను. శత్రువులలో పోరాడ వలసిన సమయమున స్త్రీ మోహంలో ఉన్నాడు. దీనిని బట్టి దావీదు జీవితంలో ఎంతో విలపించి నాడు. ఆ సమయంలో దావీదు యుద్ధమునకు పోతే ఎంత మేలు. ఒక చిన్న శరీరాశను బట్టి పాపము చేయవలసి వచ్చెను. నిగ్రహ శక్తి కోల్పోయాడు. ఎందుకంటే దేవునితో లేడు సైగా సైన్యముతో లేడు (2 సమూయేలు 11:1.5).

**గేహజీ :** (2రాజులు 5:20) గేహజీ ఒక దైవజనుని సేవకుడు అయితే నయమాను యిచ్చిన ధనం, దుస్తులు, ఎలీషా తీసుకోలేదు కాని గేహజీ వాటి కోసం ఆశ పడ్డాడు. నయమాను రథం వెనుక పరుగెత్తాడు. అతని పాదములు తన యజమాని దగ్గర నిలువలేక పోయినవి. ఎందుకంటే ధనము, దుస్తులు అతనిని ఆకర్షింపజేసెను. వాటి కోసము కొంత కాలము తన యజమానిని వదిలి వేశాడు.

నిజమే, ఈ లోకంలో మనం కూడా మన సుఖాల కోసం కొన్ని సమయాలలో యేసుప్రభువు నుండి దూరంగా పోతాము. దేవుడు నిన్ను ప్రేమించి నిన్ను ఒక గౌరవ ప్రధమైన స్థానంలో ఉంచితే నీవు దానికి వ్యతిరేకమైన జీవితం జీవిస్తే దురాశ వలన గేహజీ కుష్ఠు తెచ్చుకున్నాడు.

**ఆదాము :** (ఆది : 3:9) ఆదామును దేవుడు ఆదామా? నీవు ఎక్కడ ఉన్నావు? ఈ మాటకు అర్థం ఏమిటంటే నీవు నిలువ బడిన స్థలము ఏమిటో నీకు తెలుసా? ఆదాము ప్రతిరోజు దేవునితో కలిసి మాటలాడటం నిజం. అయితే దేవుడు తినవద్దని, అంటే అసలు ఆటు వైపు వెళ్ళ వద్దని అర్థం. అయితే వాళ్ళు ఆ చెట్టు వద్దకు ఎప్పుడు పోయారో అప్పుడు అపవాది సాతాను వారిని ప్రేరేపించేను. వారు ఆ సమయంలో నిలువదగ్గ స్థలం

నేరు. అందుకే అపవాది వారిని మోసం చేసెను. అందుకే బైబిల్‌లో ఒక మాట ఉంది. కీర్తనలు 1:1 దుష్టుల ఆలోచన చొప్పున నడువక పాపుల మార్గంలో నిలువక... అవ్వ అనేక సార్లు ఆ అపవాదితో తోటలో కలుసుకొని మాట్లాడటం జరిగి ఉండవచ్చు. అసలు ఏదేను తోట అంటే పరదైసు లేక పరలోకం అని అర్ధం. అలాంటి తోటలో నీవు దేవునితో సహవాసం చేయాలే కాని అపవాదితో కాదు గదా?. అందుకే వాళ్ళు మోసపోయారు. అందుకే దేవుడు ఆదాముని వదలి వచ్చెను. వారు నిలువ దగిన స్థలము లేదు.

ప్రియ యౌవ్వనుడా! యెహెజ్కేలు 2:1 లో మనం గమనిస్తే దేవుడు మాట్లాడుతున్నాడు నరపుత్రుడా, నీవు చక్కగా నిలువుము నేను నీతో మాట్లాడాలి. అంటే అన్ని విషయములలో నీవు దేవుని దగ్గర చక్కగా అంటే బాగుగా యుద్ధమునకు సిద్ధమైన సైనికుని వలే వుండాలి. ఎఫెసి 6:10-18 "దేవుని ఆత్మ నాలోకి వచ్చి నన్ను నిలువ బెట్టెను".

అపవాది యేసు ప్రభువును కూడా ఆలయ శిఖరము పైకి తీసుకు పోయి నిలువ బెట్టింది (మత్తయి 4:5). అనేక మంది యౌవ్వనులు ఇలాంటి శిఖరాల మీద నిలువబడి యున్నారు. వారి జ్ఞానం వారికి శిఖరం, వారి అందం వారికి శిఖరం, వారి ధనం వారికి శిఖరం వారు ఉన్న స్థితిని బట్టి వారు ఎంతో గర్వపడతారు. సాతానుడు ఇలాంటి శిఖరాలు మీద నుండి మనలను పడదోస్తాడు. యేసు ప్రభువు వారు అపవాదితో నన్ను శోధింప వద్దని చెప్పెను. మరి ఈనాడు నీవు అపవాదితో అలానే చెపుతున్నావా, లేక అపవాదికి దాసుడవు అవుతున్నావా! అపవాదిని ఎదురించుడి అప్పుడు వాడు మీ వద్ద నుండి పారిపోవును.

ఎంతో మంది యౌవ్వనుల జీవితాలు నడుము వంగిపోయి ఎంత మాత్రము చక్కగా నిలువబడలేవు. బైబిల్ లో లూకా 13:10,11 వచనములు . ఇక్కడ ఒక స్త్రీ 18 యేండ్ల నుండి బలహీనత తో ఉంది. యేసు చేతులుంచి ప్రార్థించిన వెంటనే చక్కగా నిలువ బడెను. ఇలానే మనము అనేక సంవత్సరములు బలహీనమైన జీవితాలు కలిగి ఉంటాము. సమస్యలతో వంగిపోయి ఉంటాము. ఇహలోక విచారాలతో వంగిపోయి ఉంటాము.

సాతాను అనేక విధములుగా నిన్ను దేవుని సన్నిధిలో నిలువ నియ్యక నిన్ను బయటకు నెడుతుంది. అయితే బైబిల్ లో మనం గమనిస్తే లాబాను, అబ్రహాము దాసుని చూసి "యెహోవా వలన ఆశీర్వాదము పొందిన వాడా! లోపలికి రమ్ము, నీవు బయట నిలువనేల!.

నీవు బయట నిలువనేల, అవును యౌవ్వనుడా! నీవు బయట అంటే లోకంలో నిలువనేల? ఈ లోకంలో అంధకారం నీకు ఏమి కనబడకుండా చేస్తుంది. అసలు నీవు నిలబడటానికి స్థలము కావాలి. ఆ స్థలము దేవుని సన్నిధి.

అందుకే 1 యోహాను 2:14లో ఒక మంచి మాట ఉంది "యౌవనస్థులారా మీరు బలవంతులు దేవుని వాక్యం మీ యందు నిలుచుచున్నది". దేవుని వాక్యం మన యందు అంటే వాక్యం దేవుడు. దేవుడు మనతో ఉన్నాడు అనే నిత్య సత్యం మనం మరవకూడదు. యేసుప్రభు వారు మనతో అంటే మన జీవితాలలో ఉంటానికి ఇష్టపడు చున్నాడు.

ఇప్పుడు ఆలోచించండి మీరు ఎక్కడ నిలబడు తున్నారు. చాలా మంది మన కాళ్ళ మీద మనం నిలబడాలి అంటారు. కాని దేవుడు సహాయము లేనిదే నీవు నిలబడలేవు. పేతురు నీళ్ళమీద నిలబడ్డాను అనుకున్నాడు కాని వెంటనే మునిగిపోసాగాడు. దేవుడు పైకి లేవనెత్తాడు. నన్ను నిలువ బెట్టువాడు క్రీస్తు మరియు దేవునిపాదముల చెంత ఉంది. ఆశీర్వాదము పొందినది. దేవునిలో ప్రార్థన జీవితంలో ఉండండి. 2 తిమోతి 2:22 యౌవ్వనేచ్ఛల నుండి పారిపొమ్ము, పవిత్రమైన హృదయంతో సహవాసం చేయాలి. దేవుని సన్నిధానములో నిలువబడె జీవితాలు ఎంతో సంతోషంగా ఉంటాయి. దేవుడు మిమ్ములను ఆశీర్వదించును గాక. ఆమెన్.


**గమనిక**

**GNM మరియు B.Sc. Nursingలలో ఖాళీలు కలవు. మీ పిల్లలను చేర్చాలనుకొనే వారు వెంటనే ఈ క్రింది నంబర్లకు ఫోన్ చేసి మీ సీటు రిజర్వ్ చేసుకోండి**

**9676340371, 9704255416**

# “కడదాకా చెయిపట్టి నడిపింపవా” (కవిత)

-డెస్మండ్ క్రిష్టఫర్ బండి

ప్రభూ! కరుణామయా!! యేసూ!!!
నశించిన దానిని వెదకి
రక్షించుటకే ఈ భువిపై
నరావతారిగా కన్య గర్భాన జనియించారు
మీరే మాకిల మార్గదర్శిగా జీవించారు
అద్భుత బోధలు ఎన్నో చేశారు
పరలోక మర్మాలు బయల్పరచారు
స్వస్థతలు లెక్కలేనంతగా చేకూర్చారు

*　　*　　*

మీ విషాద మరణం తలంచలేను
ఆ నిశీధి ఘడియలు - మరువలేను
మీ మాటలను దేవదూషణగ - వక్రీకరించి
అన్యాయపు తీర్పును - మీకు విధించి
యూదులు వలయముగ - చుట్టుముట్టి
వేడుకగ అరచేత - కొట్టి తిట్టి
సిలువకు బలిచేయ - పట్టు బట్టి
తలపై ముండ్ల కిరీటం - ఒత్తిపెట్టి
కట్టు బట్టలతో కలువరికి
నడిపించినట్టి దృశ్యం.. ఓహ్
మీ మనోవేదన - నా ఊహలకందనిది
ఆ కల్వరి ప్రార్థన - జగతికి క్షమను నేర్పింది

*　　*　　*

మూడున్నర వత్సరాలు మీ
సేవాయాత్రలో ముఖ్యుడై తిరిగి
జీవముగల దైవ కొమరుడవని ఎరిగి
ప్రధానయాజకుని యింట
న్యాయతీర్పు జరుగుచునుండ
చలికాచుకుంటు తీరికగ - ముంగిట
నిన్నెరుగనని ముమ్మారు బొంకిన
పేతురు భక్తుడు - మదికి రాగా
ఎంతో బాధేస్తోంది
మకెంతో భయమౌతుంది
ఆ భక్తవరేణ్యుని ముందు...
హు.. మేమెంత?
మా ఆత్మీయ బలమెంత?

*　　*　　*

తిండి గింజలకోసం -
బ్రతుకు బండి సాగించడం కోసం
తుచ్ఛ శరీరంపై తీపి చంపుకోలేక
జీవితంలో ఆశను వదలుకోనూలేక
క్రీస్తును ఇక ఆరాధించబోమని
క్రైస్తవులు అసలు కానేకామని
చెప్తాము యేసయ్యా
మునుముందు ముచ్చట
మూడార్ల ముద్రను
వేయించుకొనగ నొసట
ఎంతో దూరం లేవు ఆ రోజులు
నెరవేరుతున్నాయి మీ రాకడ గురుతులు
అందుకే కావాలి ప్రభూ మీ కృప
ప్రతి క్షణమున
నింపండి మీ ఆత్మ - మా అణువణువున



# అక్షరయజ్ఞం



శ్రీమతి కె. ప్రసన్న పరాక్రమ్

## పరిశుద్ధ గ్రంథ పరిశోధనా పట్టిక – 2

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | | | 3 ★ | | 4 | 5 | 6 |
| 7 | | ★ | 8 | | 9 | ★ | 10 | |
| ★ | 11 | 12 | | ★ | 13 | 14 | | ★ |
| 15 | ★ | | ★ | 16 | ★ | | ★ | 17 |
| 18 | | | | | 19 | | | |
| | ★ | | ★ | 20 | ★ | | ★ | |
| ★ | 21 | | 22 | ★ | 23 | 24 | | ★ |
| 25 | | ★ | 26 | 27 | | ★ | 28 | 29 |
| 30 | | | ★ | | ★ | 31 | | |

### అడ్డం

1. బాబెలు అనగా----(4) (తారుమారు) (ఆ.కాం.)
4. యేసు తన శిష్యులనుండి ఇంతదూరం వెళ్ళి మోకాళ్ళూని ప్రార్థించెను. (4)
7. యిర్మీయా ప్రవచనం: --(2)లో అంగలార్పు వినబడెను
8. ఈ స్త్రీకిడి జీవికి ఇమ్ము ఇమ్ము అను కూతురులిద్దరు కలరు (3) (అటునుండి) (సామెతలు)
9. యేసు శపించిన అంజూరపు చెట్టు ఎండిన --(2) అయింది (అటునుండి)
10. ....అపరంజి ఆభరణమెట్లో వినువాని చెవికి జ్ఞానముగల ఉపదేశకుడు అట్టివాడు. ఆభరణములు మరోపదం (3) (అటునుండి)
12. యేసు శిష్యుల పాదములు---(3)టకును... మొదలుపెట్టెను (అటునుండి)
17. బైబిలంతటిలో అతి చిన్నవాక్యము (9) (తారుమారు)
18. డా॥ డి.జి.యస్ దినకరన్ గారి పాట "---(3) వలదు మనసా"
20. ఒక మనుష్యుడు ప్రజల కొరకు చనిపోవుట ప్రయోజనకరమని యూదులకు ఆలోచన చెప్పిన వాడు-ప్రధానయాజకుడు(3) (యోహాను)
22. హేరోదు 2 సం॥లు మొదలుకొని తక్కువ వయసుగల--(2) పిల్లలనందరిని వధించెను (అటునుండి)
23. మాటిమాటికి నీ పొరుగు వాని యింటికి వెళ్ళకుము. అతడు నీ వలన ---(3) నిన్ను ద్వేషించునేమో (అటునుండి)(సామెతలు)
24. --(2) హత్య చేసిన పట్టణమా, నీకు శ్రమ, నీనెవెను గూర్చిన దేవోక్తి (నహూము)
26. నమ్మిన వారనేకులు ప్రభువు తట్టు ----(4) (అపో.కా.)
27. రాజైన ----(4) మాటలు, అతని తల్లి అతని కుపదేశించిన దేవోక్తి (తారుమారు)(సామెతలు)

### నిలువు

1. నన్ను నమోహిం అనక -- (2) అమడి
2. సీమోను పేతురు సమాధిలో ప్రవేశించి అతని (యేసు) తల ---(3)....చూచెను
3. నీతి తప్పి తన ---(3)ను స్థాపించు వానికి శ్రమ (క్రింది నుండి పైకి) (యిర్మీయా)
4. దానియేలు గ్రంథములోని అధ్యాయాలు చాల వరకు ఈ పదంతో ప్రారంభమౌతాయి (3)
5. ఒక త్రైరి (బరబ్బ) విడుదల అనునది పస్కా, <u>పాదుక</u> యేసు సిలువధ్వజం యూదులకు---(3) అయింది. (ప్రాస)
6. తిరుగటిరాళ్ళ ధ్వని తగ్గిపోవును, 'ధ్వనికి' మరోమాట (2) క్రింది నుండి పైకి
11. ఈ పిట్టను పట్టుకుంటే చేయి తెగుతుంది జాగ్రత్త, దీనిపేరు------(5)(తారుమారు)(యెషయా)
13. ఆత్మ దేహమును కూడ నరకములో నశింపజేయగల వానికి మిక్కిలి -----(5)
14. ఒక కుమారుడు తల్లిదండ్రులకు అవిధేయుడైనపుడు అతనిని వారు ఊరి---(3) యొద్ద కూర్చుండు పెద్దల యొద్దకు తీసుకుపోవాలి (ద్వితి. 21)
15. ఇశ్రాయేలీయుల జనసంఖ్య అమితమై లెక్కలేని సముద్రపు ---(3) అంత విస్తారమగును (హోషేయ)
16. నీవు పోయి సంతోషముగా నీ అన్నము ---(3) (ప్రసంగి)
18. తన తలాంతును భూమిలో దాచిన తన దాసుని ---(3)డైన చెడ్డదాసుడా అన్నాడు యజమానుడు
19. మనము---(3) చేష్టలు, దురాశలు మొ॥ వాటియందు నడుచుకొనుచు.... (1పేతురు)
20. 'పుస్తకము' అను అర్థమిచ్చు పదము (3)(దా.కీర్త)
21. యోసేపు కన్న కలలో వారు చేనిలో---(3) కట్టుచుండిరి(ఆ.కా)
22. 'విమర్శదినమందు నీ--(2) కంటె సొదొమ దేశపు వారి .... ఓర్వ తగినదై యుండును' - యేసు
25. చేతితో కొలుచు కొల ప్రమాణము (2) (క్రింది నుండి పైకి)

## జవాబులు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 యా | 2 వ | త్తు | ★ | 3 రి | ★ | 4 ఓ | 5 మె | 6 దు |
| 7 అ | ర | ★ | 8 రా | హా | 9 క | ★ | 10 దు | చి |
| ★ | 11 కు | 12 రు | యి | ★ | 13 ర | 14 అ | హ్మా | ★ |
| 15 పా | ★ | ఎ | ★ | 16 శ్రీ | ★ | బీ | ★ | 17 పి |
| 18 మె | షే | షె | మె | ★ | 19 అ | ల | క్ర్యం | ప్రు |
| హా | ★ | బె | ★ | 20 తొ | ★ | మె | ★ | ళ్ల |
| ★ | 21 జా | ఆ | 22 రి | ★ | 23 ల | 24 కు | అ | ★ |
| 25 సొ | ర | ★ | 26 సా | 27 మె | త | ★ | 28 రా | 29 హా |
| 30 మ్యు | స్త్రి | రా | ★ | ల్క్యి | ★ | 31 యూ | బా | లు |

## గమనిక

ఫోన్‌లో జవాబులు చెప్పేవారు ఖచ్చితంగా జాబు కూడా వ్రాయలని ప్రకటించాము. ఫోన్‌లో కూడా చెప్పాము. ఫోన్‌లో చెప్తే మీ పేరు ముందుగా నమోదు చేసుకుంటాము కాని, అక్షర యజ్ఞంలో ఉన్న పజిల్స్ అన్నీ కరెక్ట్‌గా వ్రాసి పంపాలి. అప్పుడే ప్రైజ్ ఇవ్వబడుతుంది. ఒక్క అక్షరయజ్ఞం ఫోన్‌లో చెప్తే సరిపోదు. మిగతా పజిల్స్ కూడా కరెక్టుగా వ్రాయాలి.

మీ సమాధానాలు లెటర్ ద్వారా కాని, ఫోన్ ద్వారా కాని మాకు తెలియజేయండి. ఫోను ద్వారా సమాధానాలు తెలియజేసిన వారు ఖచ్చితంగా లెటర్ ద్వారా సమాధానాలు పంపాలి.మీ సమాధానాలు పంపడానికి చివరి తేది 25-7-2014. మా సెల్ నెం. 9704255416, 8297715298. **(ఈ పోటీలో గెలుపొందినవారికి రూ. 25/- నగదు బహుమతి, ఎక్కువమంది విజేతలయితే లక్కీ డిప్ ద్వారా నిర్ణయించబడును.) మా చిరునామా : బైబిల్ క్విజ్, ఎడిటర్, పరిశుద్ధత, పోస్ట్‌బాక్స్ నెం. 28, ఒంగోలు - 523 001**

**....18వ పేజి తరువాయిభాగం**

వచ్చితివేమో ఆలోచించుకొనుము. అనగా ఇటువంటి కీడు యూదులకు సంభవించునని దేవుడు ఎరిగి ఆ కీడు నుండి తప్పించుటకు, ముందుగానే దేవుడు నిన్ను ఈ రాజ్యమునకు రాణిగా చేసెను. ఈ సమయములో నీవు సహాయము చేయకున్న యెడల, యూదులకు సహాయము, విడుదల మరియొక దిక్కునుండి వచ్చును. అయితే నీవును, నీ తండ్రి యింటివారును నశించెదరు అని ఎంతో విశ్వాసముతో పలికాడు. యూదులకు ఖచ్చితముగా రక్షణ కలుగునని విశ్వసించాడు. ఎస్తేరు వలన కాకపోతే మరియొక దిక్కునుండి రక్షణ కలుగునని హృదయపూర్వకముగా విశ్వసించాడు. ఇగి గొప్ప విశ్వాసం.

మృతులలో నుండి సైతము బ్రతికించగల సమర్థుడైన దేవుని పూజించుచున్నాడని విశ్వసించి అబ్రాహాము తన కుమారుని బలి యివ్వ సిద్ధపడ్డాడు.

మండుచున్న ఈ అగ్నిగుండము నుండి మమ్ములను రక్షించుటకు మేము పూజించుచున్న దేవుడు సమర్థుడు. మరియు నీ వశమున పడకుండా ఆయన మమ్మును రక్షించును అని షద్రకు, మేషాకు, అబేద్నెగో పలికారు. ఎంత గొప్ప విశ్వాసమో ఆలోచించండి.

అలానే మొర్దెకై యూదులను చంపుటకు రాజు ఆజ్ఞ అయినది కనుక ఇంక రాజుసైతం దానిని మార్చలేదు అను సంగతి తెలిసి కూడా దేవునియందు విశ్వసించి, ఎస్తేరుకు కబురు పంపించాడు. రాజ్యమంతా అల్లకల్లోలంగా వుండి ఏ యూదుని యింట కూడా రోదన లేకుండా లేదు. సమాజమంతటిలో గోలగోలగా ప్రార్థనలు, ఇలా యూదులందరూ విచారములో వుండగా, అక్కడ హామాను కుటుంబములోను, వారి బంధుమిత్రుల ఇళ్ళలోనూ విందు వినోదాలతో కేరింతలు జరుగుచున్నవి.

(ఇంకావుంది)

ఉచితం! ఉచితం!! ఉచితం!!!

విద్యను అమ్ముతున్న కాలంలో విద్యాదానం చేస్తున్న

# I.E.R.F. మిషన్ విద్యా సంస్థలు

(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే గుర్తింపబడిన సంస్థ)

## కృపాదానంగారి వీధి, క్లోపేట, 6వ లైను, ఒంగోలు

పేద బడుగు వర్గాల విద్యార్థినీ విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు గొప్ప సదవకాశం. త్వరపడండి. I.E.R.F. సంస్థ గత 40 సంవత్సరాలుగా పేద బడుగువర్గాల అభ్యున్నతి కొరకు విద్యారంగంలో ఎన్నో వినూత్న కార్యక్రమాలను చేపట్టి రెసిడెన్షియల్ స్కూల్‌తో సమానంగా విద్యను అందిస్తుంది. గత ఏడాది మా U.C.L.I. స్కూల్‌నందు 10వ తరగతిలో 90% ఉత్తీర్ణత. అంతమాత్రమే కాక ఈ సంస్థలో చదివిన వారికి దైవానుగ్రహం కూడా మెండుగా లభిస్తుందని చెప్పటానికి ఋజువు ఈ సంస్థలో చదివిన వారు అనేకులు విదేశాలలో (అమెరికాలో) ఉద్యోగం చేస్తూ ఉండటం గమనార్హం. ఈ విధంగా పేద బడుగు వర్గాల అభ్యున్నతిని సాధిస్తున్న I.E.R.F. సంస్థ గత 2 సంవత్సరాలుగా 1,2,3 తరగతులకు ఉచితముగా కాన్వెంట్ స్థాయిలో ఇంగ్లీషు బోధన మొదలుపెట్టింది. టీచర్స్ ఇంగ్లీషు మాతృభాష అయిన ఇంగ్లండు దేశపు వారు కావటం ఇంకొక ప్రత్యేకత. మా స్కూలునందు ఎలిమెంటరీ పిల్లలు సైతం ఇంగ్లీషు మాట్లాడదము గమనార్హం.

### మా స్కూలు ప్రత్యేకతలు

- ★ అన్ని తరగతుల విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కలదు.
- ★ 1,2,3 తరగతులకు ఇంగ్లండ్ దేశపు యువతులచే ఉచిత ఇంగ్లీషు బోధన.
- ★ విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనం మరియు ఒక జత యూనిఫాం ఉచితంగా ఇవ్వబడును.
- ★ విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా ఉచిత హాస్టల్ సౌకర్యం కలదు.
- ★ కులమత సంబంధం లేదు ఎవరైనా మా హాస్టల్‌లో చేరవచ్చును.
- ★ 1,2,3 తరగతులకు A/c Class Room సౌకర్యం కలదు.
- ★ ఎలిమెంటరీ విద్యార్థులకు స్కాలర్‌షిప్ సదుపాయం మరియు ఫ్యామిలీ సపోర్టు కలదు.
- ★ స్కూల్లో చదువుతున్న పిల్లల తలిదండ్రులకు కష్టకాలంలో వైద్య, ఆర్థిక సహాయము కొరకు కృషి చేయబడును.
- ★ బాలికలకు ఉచితంగా A.N.M., G.N.M. నర్సింగ్, INTER శిక్షణ ఇప్పించబడును.
- ★ B.Sc. నర్సింగ్ వారికి స్వల్ప ఫీజులతో శిక్షణ.
- ★ 1 నుండి 10 వరకు అడ్మిషన్లు జరుగుచున్నవి. సీట్లు పరిమితం విచ్చేయండి.

సీట్లు పరిమితం కనుక ముందుగా సీటు రిజర్వ్ చేసుకొనవలెను.

మీ పిల్లల చక్కని భవిష్యత్ కొరకు ఉన్నత విద్యాబుద్ధుల కొరకు ఐ.ఈ.ఆర్.ఎఫ్. సంస్థలో చేర్పించండి.

ఇట్లు

**రెవ.డా॥ జోసఫ్ కొడవటికంటి,** కరస్పాండెంట్

సెల్ : 9676340371, 9704255416